


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1










సంపుటి : 14 | సంచిక : 40 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 08-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తాము- సీఎం చంద్రబాబు



**అమరావతి పల్లె వెలుగు :**
క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఆయన ప్రసంగించారు. ఏపీని సాంకేతికంగా అగ్రగామి రాష్ట్రంగా నిలిపే దిశగా నేడు(శనివారం) కీలక అడుగు పడింది. రాజధానిలోని ఉద్దండరాయుని పాలెంలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు భారతదేశానికీ ఇదొక చరిత్రాత్మక దినమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇవాళ క్వాంటం వ్యాలీ భవనాలకు మాత్రమే పునాది వేయటం లేదని, గ్లోబల్ క్వాంటం రెవల్యూషన్‌లో భాగమయ్యే నిపుణులకు కూడా పునాది వేసుకుంటున్నామని వ్యాఖ్యానించారు. ఐక్య రాజ్యసమితి కూడా ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఇది క్వాంటం ట్రాన్సిషన్ మూమెంట్‌గా నిలిచిపోతుందని భావిస్తున్నానని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక సామర్థ్యాలు పెరుగుతున్న నేపథ్యంలో క్వాంటం టెక్నాలజీ ఓ కీలకమైన ముందడుగు అవుతుందని అన్నారు. గతంలో వచ్చిన వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకోలేక పోయిందని అన్నారు. కానీ ఐటీ విప్లవంలో దేశం ముందడుగు వేసిందని చెప్పారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్- ప్రవాస భారతీయుల సమావేశంలో మోదీ



**కౌలాలంపూర్ పల్లె వెలుగు:**
భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు మోదీకి ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్‌లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో ప్రధాని పాల్గొన్నారు. మలేసియా లో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్‌లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు.


## అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ

❶ 1980 నాటి ఓటర్ల జాబితాలో నా పేరు చేర్చలేదు

❷ ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీ వాదనలు



**న్యూఢిల్లీ పల్లె వెలుగు:**
భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్లు ముందుగానే 1980 నాటి ఓటర్ల జాబితాలో తన పేరు చేర్పించినట్లు వచ్చిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినది అని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు.
1980లోనే ఓటరు జాబితాలోకి తన పేరు చేరలేదని ఆమె స్పష్టం చేశారు. సోనియా గాంధీపై ఈ ఆరోపణలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయవాది, సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వికాస్ త్రిపాఠి చేశారు. 2025 సెప్టెంబరు 11న ఇవే ఆరోపణలతో ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషను దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగే విచారణ చేపట్టారు.



## జూన్‌లోగా ఉక్రెయిన్ -రష్యా యుద్ధానికి తెర

**పల్లె వెలుగు :**
ప్రపంచ దేశాలన్నిటినీ బెదిరింపులకూ గురిచేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కాలంలో దిగొస్తున్నారు. యుద్ధ ప్రేలాపనలు మాని శాంతి, సంధ్య వచనాలు వల్లిస్తున్నారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధం కూడా త్వరలోనే ముగియనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుదాబీ వేదికగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాల అభివృద్ధి

● పెద్దపల్లి మున్సిపాలిటీలో రూ. 110.44 కోట్లు

● సుల్తానాబాద్ మున్సిపాలిటీలో రూ. 58.61 కోట్లతో పనులు

**ఫిబ్రవరి 7 పల్లె వెలుగు :**
బీఆర్ఎస్ పాలనలో పట్టణాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కాంగ్రెస్‌పార్టీతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పట్టణాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కాంగ్రెస్‌పార్టీతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. గడిచిన రెండేళ్లలో పెద్దపల్లి మున్సిపాలిటీలో 110.44కోట్లు, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 58.61కోట్ల రూపాయలతో అభి వృద్ధి పనులు జరుగుతున్నా యని అన్నారు.

## సోయాబీన్ రైతుకు సెగ



**న్యూ ఢిల్లీ పల్లె వెలుగు:**
నూనె గింజల ధరలు పతనం. గిట్టుబాటు కాదంటున్న వ్యవసాయ నిపుణులు. భారత్-అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందంలో దేశీయ సోయాబీన్ రైతులకు నష్టం జరగనుంది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని సుమారు 1.3 కోట్ల హెక్టార్లలో సోయా సాగు చేస్తున్న రైతులకు భారీ నష్టం వాటిల్లనుంది. డ్రైడ్ డిస్టిల్లర్స్ విత్ సొలూబెల్స్ (డిడిజిఎస్) ఉత్పత్తులు అంటే మొక్కజొన్న లేదా ఇతర ధాన్యాల నుండి పిండి పదార్థాన్ని తీసివేసి పీచు పదార్థాలను ఎండబెట్టి భారత్‌కు యుఎస్ ఎగుమతి చేయడానికి ఒప్పందంలో అంగీకారం కుదిరింది. ఈ మొక్కజొన్న ఉప ఉత్పత్తిని ప్రధానంగా ఆవులు, కోళ్లు, పందులు, చేపల మేతకు ఉపయోగించనున్నారు.

## భవిష్యత్ క్వాంటందే

◆ అమరావతి క్వాంటం వ్యాలీ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబునాయుడు

◆ ఇక్కడ నుండే క్వాంటం ప్రయాణం: కేంద్రమంత్రి జితేంద్రసింగ్

◆ దేశ టెక్నాలజీ పురోగతికి పునాది: నారా లోకేష్


◆ అందుబాటులోకి టిసిఎస్ క్వాంటం క్లౌడ్ సేవలు

పల్లె వెలుగు

## ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో

**పల్లె వెలుగు**
ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు కానున్న 'క్వాంటమ్ వ్యాలీ' భవనానికి సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శంకుస్థాపన చేశారు. క్వాంటమ్ టెక్నాలజీలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపకల్పన చేశారు. ఇందుకోసం ప్రభుత్వం 50ఎకరాలను కేటాయించింది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో ఇక్కడ పరిశోధనలు సాగనున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రులు లోకేశ్, నారాయణ, దుర్గేశ్ పాల్గొన్నారు.

## ఐటి ఉద్యోగులకు ఆంత్రోపిక్ సవాలు



**అమరావతి పల్లె వెలుగు :**
సాఫ్ట్‌వేర్ రంగంలో ఎఐ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే దీనివల్ల వేలాదిమంది ఉద్యోగాలను కోల్పోయారు. తాజాగా ఎఐ మరోసారి ఐటి రంగంలో అలజడిని సృష్టిస్తోంది. అమెరికాకు చెందిన ఆంత్రోపిక్ .. కొత్త ఎఐ టూల్‌ను తీసుకొచ్చింది. కొత్తగా వచ్చిన ఈ ఎఐ టూల్ మానవ ప్రమేయం లేకుండానే క్లిష్టమైన పనులను సైతం అవలీలగా పూర్తి చేస్తుందంటూ ఉ ఆంత్రోపిక్ ప్రకటించింది. దీనివల్ల అంతర్జాతీయంగానూ భారతదేశంలోనూ ఐటి కంపెనీ షేర్లు పతనమయ్యాయి. కోవిడ్ పరిణామాల నాటి 2020 మార్చి తరువాత ఐటి కంపెనీల షేర్లు ఇంతగా నష్టపోవడం ఇదే మొదటిసారి. ఆంత్రోపిక్ అమెరికాకు చెందిన కంపెనీ. క్లాడ్ కోవర్క్ ను జనవరి చివరి వారంలో ఆవిష్కరించింది.

## కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ది చెప్పాలి

**పల్లె వెలుగు**
మాయమాటలతో ప్రజలను మోసం చేసి, దౌర్జన్యాలకు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓటుతో గట్టిగా బుద్ది చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఆయన మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పని చేసి అడుగుతున్నామన్నారు. మాయమాటల తో ప్రజలను మోసం చేసి, దౌర్జన్యాలకు దిగుతున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓటుతో గట్టిగా బుద్ది చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## అపోహలు వీడండి -కౌన్సెలింగ్‌కు కదలండి

**పల్లె వెలుగు**
సైకలాజికల్ కౌన్సెలింగ్ గురించి సమాజంలో అనేక అపోహలు ఉన్నాయి. వీటి వల్ల చాలామంది అవసరమైనప్పుడు కూడా సహాయం తీసుకోవడానికి వెనకాడుతున్నారు. ఈ అపోహలను తొలగించి, వాస్తవాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అపోహల కారణంగా 50% మంది మానసిక సమస్యలను బయటికి చెప్పుకోవడానికి భయపడుతున్నారు.

## వేసవిలో విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

**పల్లె వెలుగు**
వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి, అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. శనివారం సికింద్రాబాద్ సర్కిల్ ప్యారడైజ్ డివిజన్ పరిధిలోని సీతాఫల్‌మండి సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 16ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సీఎండీ స్థానిక అధికారులతో కలిసి ప్రారంభించారు. అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉద్యోగులకు ముషారఫ్ సూచించారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలి- సిపిఐ

**-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం డిమాండ్**



పల్లె వెలుగు గోస్పాడు.
ఫిబ్రవరి 9వ తేదీ ఏపీవో ఉపాధి కార్యాలయం వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధా విధంగా కొనసాగించాలని వి బి జి రామ్ కొత్త పథకాన్ని రద్దు చేయాలని గోస్పాడు గ్రామంలోఉపాధి కూలీలతో కరపత్రాలు పంపిణీ చేసి కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎస్ జిలాని భాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న విధానాలపై ఈనెల 9వ తేదీన గోస్పాడు ఏపీ ఓ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను సిపిఐ పార్టీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహిళా సంఘం నాయకులు కార్యకర్తలు ఉపాధి కూలీలు పాల్గొని ధర్నాలు జయప్రదం చేయాలని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని రెండు పూటల పని విధానాన్ని రద్దు చేస్తూ పాత పని విధానాన్ని కొనసాగించాలని, 200 రోజులు పని దినాలు 800 రూపాయలు రోజు కూలి పని ప్రదేశంలో తాగేదానికి మంచినీరు, మజ్జిగ, టెంటు, గడ్డపార, పదునుకు ఆటో చార్జీలు, 5 కిలోమీటర్ల దూరం ఉంటే పని అడిగిన 15 రోజుల లోపల పని కల్పించాలని, లేనిపక్షంలో నిరుద్యోగ భృతి కింద కూలి వేసి ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఉపాధి కూలీలు వలసలు పోకోకుండా మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పని ప్రారంభించాలని అన్నారు . పేద వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ గోస్పాడు గ్రామంలో ఏపీ ఓ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ మోల, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా గోస్పాడు మండల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్ఓయూ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 07 (పల్లె వెలుగు):
శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), నంద్యాల మరియు ప్రముఖ డేటా సైన్స్ సంస్థ డాటావ్యాలీ మధ్య జనవరి 30, 2026న అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, రియల్‌టైమ్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్‌లు



మరియు కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, అకడమిక్ విద్యతో పాటు పరిశ్రమ అనుభవం కలిసినప్పుడే విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని తెలిపారు. ఈ ఏమ్ఓయూ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగి, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగవుతాయని ఆయన అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. ఎన్. రమాదేవి మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు నిరంతర శిక్షణ మరియు పరిశ్రమతో నేరుగా అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పరిశోధన దృక్పథం మరియు ఇన్నోవేషన్‌ను పెంపొందించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా సంయుక్త వర్క్‌షాప్‌లు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పరిశ్రమవిద్యా సంస్థల మధ్య సహకారం మరింత బలోపేతం కానుందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

## వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాలు పిలుపు

ఫిబ్రవరి 7 (పల్లె వెలుగు)
రైతు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పెద్దయెత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి రైతు



సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఉమ్మడిగా పిలుపునిచ్చాయి. సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను విజయవాడలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, రైతు సంఘం అధ్యక్షులు వి కృష్ణయ్య, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురండి

**-ప్రజలతో మంచి సేవలు అందించండి**
**-డబ్బు లు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో-
ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ నుండి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ప్రజల్లో మంచి అభిప్రాయం లేదని ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ డిజిటల్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ద్వారా చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర కానీ మధ్యవర్తుల దగ్గరకు కానీ వెళ్ళకుండా వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం స్లాట్ బుకింగ్ ద్వారా పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు ఇతరుల చేతిలో మోసపోకుండా , అధిక మొత్తంలో డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చార్జెస్ ను నోటీసు బోర్డులో ఉంచి వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోసిగి , ఆస్పరి , నందవరం , మంత్రాలయం తదితర మండలాలలో సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, ఇప్పటినుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో విఆర్వోలు , విలేజ్ సెక్రటరీలను సస్పెండ్ చేయడం జరిగిందని, కావున ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి దగ్గర నుండి డబ్బులు తీసుకోకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందించి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే గిఫ్ట్ డీడ్, పార్టిషన్, ట్రాన్స్ఫర్, మార్టుగేజ్ తదితర రిజిస్ట్రేషన్ ప్రక్రియల గురించి చిన్న వీడియోలను తయారుచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాంప్లెట్లు తయారు చేసి అన్ని ప్రదేశాల లో పిజిఆర్ఎస్ లు జరుగుతున్న సమయాల్లో ప్రజలకు అందించాలన్నారు. ప్రతి పది రోజులకు ఒకసారి రిజిస్ట్రేషన్ సేవల గురించి స్థానిక దినపత్రికలలో



వచ్చేలాగా ప్రెస్ నోట్ లు ఇవ్వాలని , రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు రిజిస్ట్రేషన్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పది రోజులకు ఒక సారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ లు చేసి సేవలు బాగా అందించే చర్యలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, వాటిని విజయవాడ కమీషనరేట్ కు తెలిపి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

# పేదల గూడుపై కూటమి 'జేసీబీ' పంజా!

**-తడకనపల్లెలో బరితెగించిన కబ్జాదారులు.. పేదల పట్టా స్థలాల ధ్వంసం!**
**-అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులారా.. జాగ్రత్త!: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి హెచ్చరిక**







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
పేదవాడి సొంతింటి కలను కూటమి నేతలు 'జేసీబీ'లతో తొక్కుతున్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించేందుకు రంగం సిద్ధమైంది. కల్లూరు మండలం తడకనపల్లిలోని సర్వే నంబర్ 86లో జరిగిన ఈ దారుణంపై నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి శనివారం ఘాటైన పర్యటన చేశారు. ధ్వంసమైన ప్లాట్లను చూసి ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్ష్యాలతో సహా నిలదీసిన కాటసాని! తడకనపల్లె పర్యటనలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి బాధితులతో కలిసి ప్లాట్ల వద్దకు వెళ్లి, అక్కడ జరుగుతున్న అక్రమాలను సాక్ష్యాలతో సహా మీడియాకు చూపించారు. రాళ్లు మాయం -గుట్టలు సదును: గతంలో ప్రభుత్వం వేసిన ప్లాట్ల సరిహద్దు రాళ్లను తొలగించి, గుట్టలను జేసీబీలతో కొట్టి భూమిని చదును చేస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. 30 వేల పట్టాల పంపిణీ: వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో కర్నూలు, కల్లూరు ప్రాంతాల్లోని నిరుపేదలకు 30 వేల పట్టాలు ఇస్తే, అందులో 80 మంది తడకనపల్లి లబ్ధిదారుల స్థలాలపై కూటమి నేతల కన్ను పడిందని ఆరోపించారు. గ్రావెల్ దందా: కేవలం భూమి ఆక్రమణే కాకుండా, అక్కడ ఉన్న గ్రావెల్‌ను కూడా అధికార పార్టీ నాయకులు అమ్ముకుంటున్నారని ఫోటోల ద్వారా నిరూపించారు. అధికారులారా.. అమ్ముడుపోయారా? "రెండు రోజులుగా జేసీబీలు పెట్టి ప్లాట్లు ధ్వంసం చేస్తున్నా రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అని కాటసాని రామభూపాల్ రెడ్డి నిలదీశారు. గతంలోనే విఆర్ఓ, తహశీల్దార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని, లేదంటే అధికారులను కూడా బాధ్యులను చేస్తూ న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. "పేదల జోలికొస్తే ఊరుకోం!" "జగనన్న రాజ్యంలో కులాలు, మతాలు చూడకుండా అర్హులైన ప్రతి పేదవాడికి పట్టాలిచ్చాం. నేడు కూటమి నాయకులు ఆ స్థలాలను కబ్జా చేస్తుంటే అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు. తక్షణమే ఈ అక్రమాలను ఆపకపోతే నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజా గళం వినిపిస్తాం. పేదవాడి గుడిసెపై చేయి వేస్తే కూటమి పతనం ఖాయం!"

# బిజెపి పార్టీ బలోపేతమే నా ధ్యేయం- దేశాయ్ గురురాజ్

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 7
భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా జనతా వారిది జిల్లా కో కన్వీనర్ గా గురురాజ్ దేశాయ్ ఎన్నికైన సందర్భంగా వారికి బిజెపి నేతలు పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ.. రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ నన్ను దృష్టిలో ఉంచుకొని ఇచ్చిన ఈ అవకాశాన్ని పదవిగా అలోచించకుండా ఒక బాధ్యతగా భావించి జిల్ల ప్రజలకు మరియు బిజెపి కార్యకర్తలకు సముచిత న్యాయం చేకూరుస్తానని అలాగే బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మిగనూరు. నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామనా మీ అందరి సహకారంతో బిజెపిని విస్తరింప చేస్తామని అన్నారు. ముక్యంగా జిల్లాలోని రైతుల సమస్యలు ప్రజలసమస్యలు అధికారుల దృష్టికి





తీసుకెళ్ళి వాటిని త్వరతగతిన పరిష్కరించడానికి బిజెపి తరపున కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు దీూ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణం బిజెపి నాయకులు మాజి కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, నందవరం మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు కురువ బడేసాబ్, పట్టణ ఉపాధ్యక్షుడు గాజుల సురేంద్ర, కాశీరాం, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కల్లెలు శివ, మెకానిక్ శ్రీను,రజక సంఘం నాయకుడు హనుమన్న, తిమ్మాపురం పెద్దయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్, డానియల్, అది ఆంధ్రా స్కూల్ చైర్మన్ శివ పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మపోలేరమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవండ చండీ హోమంతో ఆధ్యాత్మిక కార్యక్రమం

కలసపాడు, ఫిబ్రవరి 7 (పల్లె వెలుగు)
కలసపాడు మండలంలో శ్రీ పెద్దమ్మ, పోలేరమ్మ, సత్యమ్మ, ఎల్లమ్మ, శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రమణ్యస్వామి, నాగదేవత, పోతురాజు ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చండీ హోమము కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలతో కలిసి పురోహితుడు వారణాసి వెంకటరమణయ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించింది. హోమ కుండంలో అగ్ని ప్రజ్వలింపజేసి అమ్మవార్లకు ప్రత్యేక





పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దేవతల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ శాంతి, సుభిక్షత, ప్రజల ఆరోగ్యం కోసం ఈ చండీ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

# రైతులకు 'రాజముద్ర' భరోసా-భూ హక్కులకు రక్షణే లక్ష్యం

**-ఉప్పులపాడులో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత**

**-కూటమి ప్రభుత్వంలో రైతులకు శాశ్వత భూ భద్రత: ఎమ్మెల్యే స్పష్టీకరణ**







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
రైతుల భూములకు పూర్తి స్థాయి భద్రత కల్పించి, వారి హక్కులకు భరోసా ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓర్వకల్లు మండలం ఉప్పులపాడు గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన అనంతరం, గ్రామ సచివాలయం వద్ద రీ-సర్వే పూర్తయిన రైతులకు ప్రభుత్వం జారీ చేసిన సరికొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. **వివాదాలకు తావులేని 'రీ-సర్వే'** ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ.. గతంలో భూ సంబంధిత వివాదాలు, రికార్డుల్లో లోపాల వల్ల రైతులు ఏళ్ల తరబడి కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితిని మార్చేందుకే ప్రభుత్వం పక్కాగా రీ-సర్వే చేపట్టిందని తెలిపారు. **కొత్త పాస్ పుస్తకాల ప్రత్యేకతలు:** రాజముద్ర: ప్రభుత్వ అధికారిక గుర్తింపుతో కూడిన రాజముద్రతో ఈ పుస్తకాలు జారీ చేయబడ్డాయి. క్యూఆర్ కోడ్ : ప్రతి పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల భూమి వివరాలు డిజిటల్ రూపంలో భద్రంగా ఉంటాయి. పారదర్శకత: ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియ సాగుతోంది. **రైతుల సంక్షేమమే మా బాధ్యత!** రీ-సర్వే ద్వారా రైతులకు తమ భూమిపై పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు లభిస్తాయని, భవిష్యత్తులో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు తమ భూ హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రభుత్వం అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉన్నతాధికారులు, సచివాలయం సిబ్బందితో పాటు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఉప్పులపాడు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం







**-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు ఆహ్వాన పత్రిక అందచేత**

పల్లె వెలుగు శ్రీశైలం
శ్రీశైలం,మేజర్ న్యూస్:భూ మండలానికి నాభి స్థానమైన శ్రీశైల క్షేత్రంలో ఈనెల 8 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు శనివారం అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం చైర్మన్ ఈవో,అర్చక స్వాములు,వేద పండితులు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు వేద ఆశీర్వచనలతో శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు,శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులతోపాటు పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు,అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రి లోకేష్ ఆహ్వానం. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల క్షేత్రంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను క్యాంప్ కార్యాలయం నందు దేవస్థాన అధికారులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# అక్రమ టోల్ గేట్ వసూళ్లను నిలిపివేయాలి

**-నిర్మాణ పనులు పూర్తికాకముందే టోల్గేట్ వసూలు చేయడం సరైనది కాదు.**

**-స్థానిక ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు స్పందించే తక్షణమే నిలుపుదల చేయాలి.**

**-భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్**




పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి( పీబ్రవరి 7):-
డోన్ బేతంచెర్ల మీదుగా ఎన్.హెచ్ 340ఎ జాతీయ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతుండగానే, బేతంచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద ఎన్.హెచ్ 340ఎ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన టోల్గేట్ వద్ద ప్రయాణికుల, వాహనదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం తక్షణమే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు లు ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన జాతీయ రహదారి నిర్మాణ పనులు ఓవైపు కొనసాగుతుండగానే మరోవైపు టోల్గేట్ వసూళ్ల పేరుతో అక్రమ వసూళ్లు ప్రయాణికుల వాహనదారుల నుంచి ముక్కు పిండి టోల్గేట్ వసూలు చేస్తున్నారని ఇదే జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలకు గురై వందలాదిమంది బాధితులు, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారిని కానీ వారి కుటుంబాన్ని కానీ కనీసం పట్టించుకోకుండా ఇప్పుడు వసూళ్లకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు జాతీయ రహదారిలో వాహనదారుల, ప్రయాణికులకు కనీస వసతులు లేకుండా, రహదారి భద్రత గాలికి వదిలేసి కేవలం వసూళ్ల మీదనే దృష్టి కేంద్రీకరించడం, వసూళ్లకు అనుమతులు ఇచ్చిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ప్రశ్నించారు రహదారిపై విద్యుత్తు, లైటింగ్ సౌకర్యం లేని కారణం చేత అనేక ప్రమాదాలు నేటికీ సంభవిస్తున్నాయని, నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిలను నాణ్యత లేకుండా నిర్మిస్తూ, జాతీయ రహదారి నిర్మాణంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మొత్తం జాతీయ రహదారినంత నాసిరకంగా నిర్మిస్తున్నారని, ప్రజల ప్రాణాల కన్నా అక్రమ సంపాదనే లక్ష్యంగా నిర్మాణ పనులు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు మరోవైపు నిరంతరం పొట్ట చేతో పట్టుకొని బతుకు తెరువు కోసం కూలీ పనులకై ప్రయాణించే వాహనదారుల, ప్రయాణికులపై టోల్గేట్ వసూలు చేయడం తక్షణమే నిలిపివేయాలని స్థానిక శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఎన్.హెచ్ 340ఎ నిర్మాణ పను లు పూర్తయ్యేంత వరకు అక్రమ టోల్గేట్ వసూళ్ళను నిలిపివేయాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం





మహానంది, పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డిలు ఆహ్వానించారు. శనివారం సీఎం, మంత్రి కార్యాలయాల్లో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. మహానందీశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు. అనంతరం వేద పండితులు, అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసి, స్వామి వారి శేష వస్త్రాంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. క్షేత్ర అభివృద్ధి పై ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రభుత్వ సహకారాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారిచే ప్రవచనాలు

పల్లె వెలుగు/ చాగలమర్రి;



నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యములో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారిచే ప్రవచనాలు వినిపించారు. ఈదుల ఎల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారికి పూలమాల వేసి, శాలువ కప్పి సత్కరించారు. ఈదుల ఎల్లారెడ్డి ఆధ్వర్యములో శివ స్వాములకు, నరసింహ స్వాములకు, భక్తులకు దాదాపుగా 200మందికి శివాలయములో బిక్ష ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో బిక్ష దాతలు ఈదుల ఎల్లారెడ్డి ధర్మపత్ని సుమలత ,కుమార్తె అక్షయ , కుమారుడు హితేశ్వర్ రెడ్డి , పినాకినిరెడ్డి, రామసుబ్బమ్మ, వినీత, శివ కార్తికేయరెడ్డి, ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, శివ స్వాములు, నరసింహ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమె బోధన కళాత్మక బోధన -బండి పరిమళ జ్యోతి





కాశి నాయన మండలం ఫిబ్రవరి 7 (పల్లె వెలుగు )
కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యాభ్యసనతో పాటు చిన్నారి విద్యార్థులు వారి సృజనాత్మకతను మెరుగులు దిద్దుకుంటూ ఉల్లాసంగా గడిపారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి సహకారంతో విద్యార్థులు చిత్రాలు వేయడం,చార్టులు,రంగు కాగితాలు ఉపయోగించి పూల గుత్తులు,పడవ, టోపీ,గణితం గుర్తులు, వెజిటబుల్స్,జంతువులు మొదలగు ఆకృతులు బొమ్మలు తయారు చేసేలా పరిమళ జ్యోతి ప్రోత్సహిస్తున్నారు. తరగతిలో విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన చేస్తూనే రైమ్స్, ఆటల ఆధారిత పాఠాలు పప్పెట్స్ ద్వారా స్ఫూర్తి కథలు బోధిస్తూ విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి కృషి చేస్తున్నారు.

# ఘనంగా మాతా రమాబాయి జయంతి వేడుకలు



హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 07
తన కడుపున పుట్టిన బిడ్డల క్షేమం కంటే ఈ దేశంలోని కోట్లాది మంది పీడిత ప్రజల విముక్తి ముఖ్యమని భావించిన త్యాగమూర్తి రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ సతీమణి రమాబాయి అని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, తెదేపా మండల కన్వీనర్ తిప్పయ్య,ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు గుర్తుచేశారు. శనివారం 128వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పెట్రోల్ బంకులో రాంబాయి ని ఉద్దేశించి మాట్లాడుతూ మాతా రమాబాయిని చరిత్ర 'సింబల్ ఆఫ్ శాక్రిఫైస్'గా గుర్తు పెట్టుకుంటుందని, ఆమె చేసిన త్యాగాల కారణంగా డా.బి.ఆర్. అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావిగా అవతరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత యువ నాయకులు సిహెచ్ అశోక్, మల్లికార్జున, హనుమంతు (జార్జ్), మహాదేవ, వరాల వీరేష్, భాస్కర్, అరుణ్ కోగిలతోట వీరేష్, హనుమంతు, మృత్యుంజయ, దేవేంద్ర, డ్రైవర్ మల్లికార్జున,కన్నుమూచ్చు వీరేష్, లల్సాబ్, అరుణ్, శివ,మరియు తదితర దళిత సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు



**రుద్రవరం. పల్లె వెలుగు :**
మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, ప్రకాశం ,కడప జిల్లాల నుంచి వచ్చినభక్తులు స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వహకులు ఉదయం అల్పాహారము మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు.

# లక్ష్యం దిశగా చదవాలి-ఆరోగ్యమే మహాభాగ్యం-సీఐ వెంకట్రామిరెడ్డి



-మాట్లాడుతున్న సి ఐ వెంకట్రామిరెడ్డ్

**పల్లె వెలుగు -ప్యాపిలి**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్యాపిలి సిఐ వెంకట్రామి రెడ్డి, ఎస్ఐ నాగార్జున పేర్కొన్నారు. శనివారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయ (కేజీబీవీ)లో విద్యార్థినులకు కౌన్సిలింగ్ మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ..చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థినులు కష్టపడాలన్నారు. అధ్యాపకులు తరగతి గదుల్లో చెప్పే అంశాలను శ్రద్ధగా నోట్ చేసుకోవాలని, టెక్స్ట్ బుక్స్‌ను క్షుణ్ణంగా చదవాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి పౌరులని ఆయన ఉద్ఘాటించారు. కుష్టు వ్యాధిపై అప్రమత్తత అవసరం. డీపీఎంఓ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 'స్పర్శ' కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు సూచనలు చేశారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు ఉండటం. కనురెప్పల వెంట్రుకలు రాలడం, కాళ్లు చేతుల్లో జోములు రావడం వంటివి కుష్టు లక్షణాలు కావచ్చని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తలను లేదా వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయితే ఎం డి టీ మందులతో పూర్తి స్థాయిలో నయం చేయవచ్చని భరోసా ఇచ్చారు. బాల్య వివాహాలను అరికట్టాలంటే బాలికలు చదువును కొనసాగించడమే ఏకైక మార్గమన్నారు. అమ్మాయికి 18 ఏళు , అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని స్పష్టం చేశారు. క్యాన్సర్, క్షయ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు ఋతుక్రమ పరిశుభ్రత, 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళీ కృష్ణ, రాఘవేంద్ర గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక, జయలక్ష్మి, ఆశా కార్యకర్త రమాదేవి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రెండు కొండచిలువలు స్వాధీనం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 7:**
బండి ఆత్మకూరులో రెండు కొండచిలువలను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని రైస్ మిల్లు వద్ద రెండు కొండచిలువలు సంచరిస్తున్నాయని సమాచారం రావడంతో అటవీ సిబ్బంది శనివారం ఇక్కడికి చేరుకున్నారు. రిస్క్ టీం సభ్యులు గోపి నిఖిల్ మనోజ్ తదితరులు ఇక్కడికి చేరుకొని చాకచక్యంగా రెండు కొండలు చిలువలను పట్టుకున్నారు. వాటిని జాగ్రత్తగా సంచులలో భద్రపరిచి అటవీ ప్రాంతంలో వదిలివేస్తామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హైమావతి తెలిపారు.



# కొలిచే వారి కొంగు బంగారం రేణుక ఎల్లమాంబ



**-ఫోటో రైట్ అప్01: అశేష జనవాహిని మధ్య లాగుతున్న అమ్మవారి రథోత్సవం**





**పల్లెవెలుగు-కోసిగి.**
కొలిచే వారి కొంగుబంగారం కోరిన కోర్కెలు తీర్చే దేవతగా విరజిల్లుతున్న కోసిగి రేణుక ఎల్లమాంబ రథోత్సవం శనివారం అశేష జనవాహిని మధ్య కన్నుల పండుగగా సాగింది. సాంప్రదాయ బద్ధంగా కోసిగి దొరల వంశస్తులైన మురళి దొర , శ్రీనివాసు దొర,శ్యాంసుందర్ రాజు దొర ,రాజశేఖర్ దొర ఇంటి నుంచి సర్కార్ పూర్ణకుంభం మేళ తాళాలతో గ్రామ పూరవీధుల గుండా ఊరేగిస్తూ అమ్మవారి గుడి దగ్గరికి ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవం లాగారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని రేణుక ఎల్లమాంబకు ఆలయ అర్చకులు బసవరాజు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ ల ఆద్వర్యంలో ఎల్లమాంబకు తెల్లవారు జాము నుంచి కుంకుమార్చన,ఫల పుష్ప అలంకరణ మాహా మంగళహారతులు వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మను దర్శించుకోవడానికి ఆంధ్ర, తెలంగాణ ,కర్ణాటక ,మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. కుడుము గుగ్గిళ్ళు నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజుల నుండి గ్రామ సర్పంచ్ కుమారి. అయ్యమ్మ , పంచాయతీ సెక్రెటరీ వై.రంగ స్వామి ల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం వేలాదిమంది భక్తుల నడుమ ఉదో ఉదో తాయి ఎల్లమ్మ అంటూ నామస్మరణంతో ఆలయం నుండి పాదాల వరకు రథోత్సవం లాగి తిరిగి యధాస్థితికి చేర్చారు. వైసిపి,టిడిపి , బిజెపి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి బార్గవి, సీఐ మంజునాథ్ , ఎస్ఐ రమేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ నాయకులు: మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ,జిల్లా ట జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి , వైసీ యువ నాయకులు ప్రదీప్ రెడ్డి మండల ఇన్చార్జ్ మురళీమోహన్ రెడ్డి, మండల నాయకులతో పాటు మండల టిడిపి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మీడియా సాక్షిగా -ఏపీ టుడే ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ అంజి పై దాడి

**-చేయి చేసుకున్న టిడిపి కన్వీనర్ కృష్ణారెడ్డి**
**-కోక ఊడిపోయినందుకు కోపం రాలేదంట**
**-తోడికోడలు నవ్వినందుకే వచ్చింది తంటా అన్నట్లుగా మారింది టిడిపి నాయకుడి పరిస్థితి**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 7:**
మీడియా సాక్షిగా ఓ ఎలక్ట్రానిక్ మీడియా టీవీ రిపోర్టర్ పై దాడి జరిగింది. ఈ నేపథ్యంలో మీడియా రిపోర్టర్ ఎడమ కంటికి గాయమైంది. బాధితుడు రిపోర్టర్ అయిన ఆంజనేయులు కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామంలోని రైతు సేవా సహకార సంఘంలో యూరియా సక్రమంగా పంచడం లేదని, పలువురు రైతులు ఆరోపించిన మేరకు ఏపీ టుడే ఎలక్ట్రానిక్ మీడియాలో శుక్రవారం కథనం వెలువడడం జరిగిందని ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కథనం ప్రసారం కావడంతో స్పందించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు కొందరు శనివారం సంత జుటూరు సహకార సంఘానికి విచారణ నిమిత్తమై వచ్చారు. ఈ నేపథ్యంలో సొసైటీకి చెందిన ఇస్మాయిల్ అనే డైరెక్టర్ ఆంజనేయులుకు ఫోన్ చేసి అధికారులు సొసైటీ కి వచ్చారు మీతో మాట్లాడాలా సొసైటీ కి రావాలంటూ చరవాణి ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఆంజనేయులు శనివారం మధ్యాహ్నం సొసైటీ కి చేరుకున్నారు. అప్పటికే సొసైటీ లో ఉన్న అధికార పార్టీ నాయకులు కొందరీ తో పాటు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి అక్కడే ఉన్నారు. ఆంజనేయులు అక్కడికి చేరుకోగానే నాయకులందరూ అతనితో వాగ్వాదానికి దిగారు. సొసైటీ మాది, మా ఇష్టం వచ్చినట్లు పంచుకుంటాం! అడగడానికి నువ్వు ఎవరు అంటూ వాగ్వాదానికి దిగారు. రైతుల ఆరోపణ మేరకే తాను ఎరువుల పంపిణీ వ్యవహారాన్ని వెలుగులోకి తేవడం జరిగిందని ఆంజనేయులు కూడా అక్కడి వారితో వాగ్వాదానికి దిగారు. ఈ సంఘటనతో సహనం కోల్పోయిన టిడిపి కన్వీనర్ నాగకృష్ణారెడ్డి ప్రింట్ మీడియా సాక్షిగా టీవీ రిపోర్టర్ ఆంజనేయులుపై దాడి చేసి చేయి చేసుకున్నారు. దీనివల్ల ఆంజనేయులు ఎడమ కంటికి గాయమైంది. జరిగిన సంఘటనపై ఆంజనేయులు, తోటి జనం పత్రిక రిపోర్టర్ వెంకటసుబ్బయ్య తో కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి ఏఎస్ఐ అక్బర్ కు వివరించారు. ఈ విషయాన్ని ఏఎస్ఐ అక్బర్ ఎస్ఐ జగన్మోహన్ కు చరవాణి ద్వారా సమాచారం అందించారు. బాధితుడు ఆంజనేయులు ఎస్పై తో మాట్లాడిన పిదప,జరిగిన సంఘటన లో ఎలాంటి దాడి జరగలేదు కదా! మీరు సర్దుకుపోవాలంటూ ఎస్ఐ ఉచిత సలహా ఇచ్చారని బాధితుడు ఆంజనేయులు పేర్కొన్నారు. అక్కడి నుండి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆంజనేయులు చికిత్స పొందుతున్నారు. **పథకం ప్రకారమే ఆంజనేయులుపై దాడి.** సంత జూటూరులో ఏపీ టుడే రిపోర్టర్ ఆంజనేయులు పై ఒక పథకం ప్రకారమే దాడి జరిగినట్లుగా తెలుస్తోంది. పార్టీ నాయకులను కొందరిని సొసైటీలో కి రప్పించుకొన్నారు. సొసైటీలో జరిగిన అక్రమాల ఆరోపణలపై జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుండి ఇద్దరు అధికారులు కూడా సొసైటీలో కూర్చొని ఉన్నారు. సొసైటీ సిబ్బంది, విచారణకు వచ్చిన అధికారుల, ప్రింట్ మీడియా సాక్షిగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగకృష్ణారెడ్డి ఆంజనేయులు ను పత్రికలో రాయలేని విధంగా అమ్మనా బూతులు తిడుతూ చేయి చేసుకున్నారు. మండలంలో ఒక గౌరవప్రదమైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి సహనం కోల్పోయి ఆంజనేయులుపై దాడి చేయడంతో అక్కడున్న నాయకులతోపాటు ప్రింట్ మీడియా మిత్రులు కూడా విస్తు పోయారు. ఒక వ్యక్తిగా కంటే గౌరవపదమైన పదవిలో పనిచేస్తూ రిపోర్టర్ పై చేయి చేసుకొని తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట బజార్నపడే విధంగా ప్రవర్తించారని పలువురు అప్పుడే చర్చించు కో వడం చర్చనీయాంశమైంది ఒక్కొక్కరిని గొంతు కోస్తా కొడుకుల్లారా అంటూ కృష్ణారెడ్డి ఆవేశంతో ఊగిపోతూ మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేశారని ఆంజనేయులు విచారం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై వివరణ ఇవ్వాల్సింది పోయి ఇలా దాడి చేయడంలో అర్థం లేకుండా పోతుంది. సొసైటీకి విచారణకు వచ్చిన నంద్యాల జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వచ్చిన అధికారులు కూడా ఈ సంఘటనపై ప్రేక్షక పాత్ర వహించడం ఆశ్చర్యం గొలుపుతూ ఉంది. సొసైటీలో ఎరువుల పంపిణీ వ్యవహారంలో ఏమాత్రం సంబంధంలేని వ్యక్తులు కూడా సొసైటీలోకి చేరుకొని భయానక వాతావరణాన్ని సృష్టించారు.కన్వీనర్ గొంతుతో బ్యాంకు సిబ్బంది కొందరు శృతి కలుపుతూ టీవీ రిపోర్టర్ ఆంజనేయులుపై మాటల వ్యంగ్యోక్తులను ప్రయోగించడానికి బట్టి చూస్తే, అందరూ కలిసి ఆంజనేయులుపై మూకుమ్మడిగా దాడి చేయాలని కంకణం కట్టుకొని ఇలాంటి ప్రయత్నానికి ఒడిగట్టారని తేటతెల్లమవుతూ ఉంది.

# నేచర్స్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అవార్డులో పంపిణీ

**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్:-**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నర్చర్ యూత్ సొసైటీ, కొలిమిగుండ్ల ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రతిభ అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థినులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, పోటీ మనోభావాన్ని పెంపొందించడం,ఆత్మవిశ్వాసాన్ని పెంచడం లక్ష్యంగా టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్, వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు నర్చర్ యూత్ సొసైటీ తరపున ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు మరియు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి నర్చర్ యూత్ సొసైటీ అధ్యక్షులు పి. సాగర్, ఉపాధ్యక్షులు దివాకర్, కార్యదర్శి శ్రీ ఎం. శ్రీరామ్ అల్లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థినుల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులను తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విభాగాధిపతులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థినుల విద్యా, సాంస్కృతిక అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.



RNI-APTEL/2012/46499

# శ్రీ శ్రీ శ్రీ మౌలాలి తాత మిన్నల్ల తాత ఉరుసు వేడుకలలో-ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 7**

ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండల పరిధిలోని ఓంటెడుదిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ మౌళాలి తాత, మిన్నల్ల తాత ఉరుసు వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఉరుసు వేడుకలలో భాగంగా నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. రైతుల జీవన విధానానికి అనుసంధానమైన ఈ క్రీడలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. యువ నాయకుడు ఉపేంద్ర రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్ ఆచారి, పార్టీ కార్యకర్తలు శివన్న, నాగప్ప, సురేష్ ఇచ్చిన విందుకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య నాయుడు, మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి







**-ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు.**
**-జిల్లాలో 55 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ.**
**-సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు.**
**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, డీఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డీఐఓ శంకర్ నాయక్, జిల్లా కార్మిక అధికారి బషీరున్నిసా, ఎస్ఎస్ఎ పీఓ నిత్యానంద రాజు, డీఈసీ సభ్యులు సునీత, సుంకన్న, మద్దిలేటి స్వామి, రమణ, శ్రీకాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని డీఆర్ఓను ఆదేశించారు. జిల్లాలోని 55 పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని డీఎంఅండ్‌హెచ్‌వోను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు 15,443 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం పరీక్షలకు 14,424 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, మొత్తం 29,867 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగినంత లైటింగ్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా గదిలో గోడ గడియారం ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రహదారులకు సమీపంలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను భద్రతతో పోస్టు కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, ప్రశ్న పత్రాల సెట్టు నెంబర్లు అందిన వెంటనే పోలీసు ఎస్కార్ట్‌తో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు తరలించే ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.

# కల్లూరు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**-16 వార్డుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో సమీక్ష**
**-340-సి రహదారి విస్తరణకు టిడిఆర్ ప్రక్రియ వేగవంతం**
**-తాగునీరు, వీధి దీపాలు, పార్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగర పరిధిలోని కల్లూరు అర్బన్ ప్రాంత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి కల్లూరులోని 16 వార్డుల అభివృద్ధి పనులపై ఆమె విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారి విస్తరణపై ఆదేశాలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దామోదరం సంజీవయ్య కూడలి నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340-సి రహదారి విస్తరణ పనులకు సంబంధించి టిడిఆర్‌ల జారీ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ వద్ద రహదారి ఆక్రమణలను తొలగించి, రద్దీ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం. వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారులకు దిశానిర్దేశం చేశారు: పార్కుల పరిరక్షణ: నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఆక్రమణకు గురైన పార్కును తక్షణమే స్వాధీనం చేసుకుని, ధనలక్ష్మి పార్కుతో పాటు ఇతర పెండింగ్ పార్కులను అభివృద్ధి చేయాలి. మౌలిక సదుపాయాలు: వీధి దీపాల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని, తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు అవసరమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పాలనలో పారదర్శకత: సచివాలయాల్లో సిబ్బంది పనివేళల్లో అందుబాటులో ఉండాలని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు స్థలాల పన్నుల విధింపుపై విచారణకు ఆదేశించారు. సమన్వయంతో ముందుకెళ్తాం: కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సూచించిన సమస్యలను చట్టపరిధిలో, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తోందని, ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, వివిధ విభాగాల ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల వాటా తగ్గుతోంది

**పల్లె వెలుగు**

భారతదేశం ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో బాలలు, యువత ఉన్న దేశం. అయినప్పటికీ, బాలల అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంలేదు. బడ్జెట్ ఫర్ చిల్డ్రన్ (బి.ఎఫ్.సి) అనేది యూనియన్, రాష్ట్ర బడ్జెట్లలో బాలలకు సంబంధించిన ఖర్చుల విశ్లేషణ చేసే సంస్థ.

# డ్రోన్‌లో వైద్య సామగ్రి తరలింపు

రోగుల నుంచి సేకరించిన రక్త నమునాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అత్యవసర మందులు, రక్త నమూనాలు జిల్లా ఆసుపత్రి కు తరలించేందుకు మెడికల్ డ్రోన్లను ప్రారంభించిన విషయం తెలిసిందే. సిహెచ్‌సిలో వచ్చిన రోగుల రక్తనముల సేకరణ, వాటి రిపోర్టులు శనివారం పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి ముంచంగిపుట్టు సిహెచ్ సి కు దిగేందుకు డ్రోన్ గాల్లో చక్కర్లు కొట్టడంతో వారపు సంతలో వచ్చిన గిరిజన ప్రజలందరూ ఆసక్తిగా తిలకించారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఎన్ఎండి ఫిరోజ్ భరోసా 10,000 ఆర్థిక సాయం అందజేత






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని 38వ వార్డు ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన అత్యంత దురదృష్టకరమని నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు 38 వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పేర్కొన్నారు. శనివారం వారు ప్రమాద బాధితులను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితుల పరిస్థితిని చూసి చలించిన ఎన్ఎండి ఫిరోజ్ , 38 వ వార్డు ఇంచార్జి బుగ్గరాముడు ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ₹10,000 నగదును తక్షణ ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ ప్రమాదంపై అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం నుండి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకువస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు. బాధితులు అధైర్య పడకూడదని, తెలుగుదేశం పార్టీ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్,లింగమయ్య,ప్రవీణ్, చౌడన్న, శేకర్, కేశాలు, అబ్దుల్లా, చిన్న రాయుడు, జాన్సన్, సౌభాగ్య,శేసన్న స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0 పోర్టల్ :విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం





**పాణ్యం ఫిబ్రవరి 7 పల్లె వెలుగు :**

మండలం వ్యాప్తంగా విద్యాంజలి 2.0. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ లు కోటయ్య, సుబ్రహ్మణ్యం, సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ సమావేశ మందిరంలో కార్యక్రమం అమలు పై ఒక రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యాంజలి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ పోర్టల్ ద్వారా స్వచ్ఛంద సంస్థల ద్వారా వాలంటీర్ల ద్వారా పాఠశాలకు అవసరమగు మౌలిక సదుపాయాలను ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి పోర్టల్ నందు నమోదు చేసుకోవడం ద్వారా మౌలిక వసతులు సమకూర్చుకోవచ్చు అన్నారు. స్వచ్ఛంద సేవలు అందించే వలంటీర్లు,ఏజెన్సీలు తమ సేవలు,సేవ రూపంలో వచ్చే వస్తువులను పోర్టల్లో పొందుపరుస్తారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, గృహిణిలు, వ్యాపారవేత్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాములు నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్, ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# లోయలో పడ్డ బొలెరో వాహనం-తప్పిన పెను ప్రమాదం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ రోడ్ లో ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని లారీ ఢీకొనడంతో లోయలో పడిన ఘటన చోటుచేసుకుంది. శనివారం బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన సద్దాం వరిగడ్డి కట్టలతో గిద్దలూరు వెళ్తున్నారు. శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సమీపంలో మూత్ర విసర్జన కోసం వాహనాన్ని ఆపుకోగా, అదే సమయంలో వెనుక నుంచి లారీ ఆగి ఉన్న బొలెరో ను ఢీకొనడంతో లోయలో పడిందని ప్రయాణికులు తెలిపారు. దీంతో డ్రైవర్ సద్దాం ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటనపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.

పల్లె వెలుగు

ఆదివారం 08-02-2026

# విద్యాంజలి 2.0 కార్యక్రమం



సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 7

శనివారం సి.బెళగల్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సి. బెళగల్ యందు కె.యెస్. ఆదమ్ బాషా ఆధ్వర్యంలో ప్రభుత్వప్రాథమిక,ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు అందరికీ ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 వరకు రిసోర్స్ పర్సన్స్ శుభానంద రావు గారు, శ్రీమతి నసీమా విద్యాంజలి 2.0 యొక్క ఆవశ్యకతను, ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల అవసరాలు, నిధుల సమీకరణ, దాతల నుండి విరాళాలు, ప్రవాస భారతీయుల నుండి విరాళాలు, కార్పొరేట్ సంస్థల నుండి విరాళాలు సేకరించుట మరియు స్వచ్ఛంద సంస్థల నుండి విరాళాలు సేకరించుట గురించి వివరంగా చర్చించడమైనది. విద్యాంజలి 2.0 పథకం ద్వారా ఉద్యోగాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియమకాలుఉండవని మధ్యలో ఉన్న దళారీలు చెప్పిన మాటవిని మోసపోవద్దనియు, తప్పుడు నియామక పత్రాలు తెస్తే పై అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ చేర్చుకోకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ప్రధానోపాధ్యాయులు, సీఎంఆర్టీలు పాల్గొన్నారు.

# క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు అందుబాటులోకి



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

క్యాబ్ బుక్ చేసుకున్నంత సులభంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలను వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో డ్రోన్ సేవలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న "యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్" యాప్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్ సేవలను సులభంగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ డ్రోన్ సేవల ద్వారా పురుగుమందులు, ఎరువులు, విత్తనాలను వ్యవసాయ భూములపై చల్లే సౌకర్యం ఉందని, దీని వల్ల సమయం, కూలీల వ్యయం గణనీయంగా ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఒకే యాప్‌లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలుందని తెలిపారు. రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా, ప్రతి ప్రాంతంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# టిటిడి బోర్డు మెంబర్ మల్లెలరాజశేఖర్ కూతురు వివాహానికి ఆహ్వానం



దొర్నిపాడుఫిబ్రవరి 7 పల్లె వెలుగు న్యూస్

తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు మెంబర్, నంద్యాల జిల్లా టిడిపి మాజీప్రెసిడెంట్ మల్లెల రాజశేఖర్ కూతురు వివాహ వేడుకకు దొర్నిపాడు మండల టిడిపి సెక్రెటరీ కొత్త పల్లె సురేంద్రను ప్రత్యేకంగా ఆహ్వానం పలికి వివాహ పత్రికను అందజేశారు, కొత్తపల్లెసురేంద్ర స్వగృహంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, మన పైన ఉందని రాజశేఖర్ సురేంద్రకు సూచించారు, వివాహ వేడుకకు తప్పనిసరిగా హాజరు కావాలని రాజశేఖర్ కోరినట్లు సురేందర్ తెలిపారు.

# గజ్జహల్లిలో మార్మోగిన శివనామస్మరణ







**-కనుల పండువగా శివపూజ**

హొళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 07

శివ మాలధారణ స్వాముల శివ నామస్మరణ.. శరణు ఘోషతో శివ మహాపూజ కనుల పండువగా జరిగింది. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన శివ మహాపూజకు శివ మాలధారణ స్వాములు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భక్తులు డోల్లులతో స్థానిక శ్రీ పోతలింగేశ్వర స్వామి ఆలయం నుంచి బస్టాండ్ మీదుగా శివలింగం ఊరేగింపు నిర్వహించారు. పోతలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా మంటపంలో శివుడికి రుద్రాభిషేకం, లింగాష్టకం, శివాష్టకం, ద్వాదశ జ్యోతిర్లింగ పూజ, మహా మంగళ హారతి నిర్వహించారు. గురుస్వామి సురేష్ శాస్త్రి భక్తబృందం సభ్యులు భక్తి గీతాలతో అలరించారు. హాజరైన శివస్వాములు, భక్తులకు అన్నదానం చేశారు.

# కాశినాయన మండలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ: 13 మందిపై కేసు నమోదు

**-వాహనాలు స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**





కాశినాయన, ఫిబ్రవరి 7 (పల్లె వెలుగు)

కాశినాయన మండలం మూలపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా సాగుకు సిద్ధం చేస్తున్న వారిపై రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ అక్రమ ఆక్రమణకు సంబంధించి మొత్తం 13 మందిపై కేసు నమోదైనట్లు ఎస్సై పి. యోగీంద్ర తెలిపారు. సంఘటన వివరాలు: గత కొద్దిరోజులుగా మూలపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని కొంతమంది రైతులు ఆక్రమించి టిప్పర్లు, జెసిబిలు మరియు హిటాచీలతో చదును చేస్తున్నారన్న పక్కా సమాచారంతో, ఈ నెల 5వ తేదీ (05-02-2026) నాడు ఆర్డీఓ, తహశీల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అధికారులు వెళ్లే సమయానికి అక్కడ యంత్రాలతో భూమిని చదును చేస్తున్న దృశ్యం కనిపించింది. వెంటనే స్పందించిన అధికారులు అక్రమంగా వినియోగిస్తున్న రెండు హిటాచీలు, ఒక జెసిబి మరియు ఒక టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదైన నిందితుల జాబితా: ప్రభుత్వ భూమిని ఆక్రమించి చదును చేస్తున్నారనే తహశీల్దార్ (వీ=ా) ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ క్రింది వారిపై కేసు నమోదు చేశారు: బసిరెడ్డి భాస్కర్ రెడ్డి (గంగానపల్లి) బసిరెడ్డి ఓబుల్ రెడ్డి (గంగానపల్లి) బసిరెడ్డి రవీంద్రారెడ్డి (గంగానపల్లి) అంబావరం చంద్రశేఖర్ రెడ్డి (గంగానపల్లి) పాణ్యం పీరయ్య (గొంటువారిపల్లి)పంగా వెంకటకృష్ణారెడ్డి (గంగానపల్లి) రామాపురం భాష (గంగానపల్లి) బసిరెడ్డి వెంకటరెడ్డి (గంగానపల్లి) పబ్బతి సాల్మన్ (నర్సాపురం) కొండా రామ సుబ్బారెడ్డి (గంగానపల్లి) ఎర్రబల్లి ఎల్లయ్య (మిద్దెల) బోవిల్ల చంద్రశేఖర్ రెడ్డి (నరసాపురం) అఫ్రోజ్ (కలసపాడు) ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబు నీచ రాజకీయాలకు దేవుడిని వాడుకుంటున్నారు

## -కాటసాని రామభూపాల్ రెడ్డి

**-తిరుమల లడ్డూపై పచ్చి అబద్ధాలతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు**

**-సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చినా ఇంకా అపవాదులు వేయడం దుర్మార్గం**

**-తప్పుడు ప్రచారానికి భక్తులకు క్షమాపణ చెప్పాల్సిందే..**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాజకీయ లబ్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీవారిని, పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని వాడుకోవడం అత్యంత దుర్మార్గమని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజాలు నిలకడ మీద తేలాయి. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని గతంలో చంద్రబాబు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయాయని కాటసాని పేర్కొన్నారు. దేశంలోనే అత్యున్నత సంస్థలైన, చీణదీ ల్యాబుల నివేదికలు, ఆపై సీబీఐ విచారణలో ఎక్కడా జంతువుల కొవ్వు ఆనవాళ్లు లేవని స్పష్టమైందని గుర్తుచేశారు. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాత కూడా చంద్రబాబు తన తప్పును ఒప్పుకోకుండా, మళ్ళీ కొత్త అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యల నుంచి దారి మళ్లించేందుకే.. పరిపాలనలో పూర్తిగా విఫలమై, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిన చంద్రబాబు.. ఆ విమర్శల నుంచి తప్పించుకోవడానికే 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఆరోపించారు. "తిరుమల లడ్డూ ఒక వస్తువు కాదు, అది కోట్ల మంది భక్తుల విశ్వాసం. అలాంటి పవిత్ర ప్రసాదంపై అపవిత్రమైన మాటలు మాట్లాడి భక్తుల మనోభావాలను గాయపరిచారు. ఇప్పుడు అది అబద్ధమని తేలిన తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పరా?" అని ప్రశ్నించారు. అయోధ్య లడ్డూపై కూడా అబద్ధాలే అయోధ్యకు కల్తీ నేయితో చేసిన లడ్డూలు పంపారని పవన్ కళ్యాణ్ పదేపదే అబద్ధాలు చెబుతున్నారని, వాస్తవానికి టీటీడీ బోర్డు సభ్యులు సంప్రదాయ పద్ధతిలో తయారు చేసిన నెయ్యిని విరాళంగా ఇచ్చారని కాటసాని స్పష్టం చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే వీరు, దేవుడి పేరుతో అబద్ధాలు చెప్పడం ఏ ధర్మమో చెప్పాలని నిలదీశారు. వ్యవస్థలపై దాడి ఆపాలి..సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిగిన విచారణను, జాతీయ స్థాయి సంస్థలను కూడా చంద్రబాబు తప్పుబడుతున్నారని, ప్రశ్నించిన వైఎస్ఆర్సీపీ నాయకులపై దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అబద్ధాల ప్రచారాన్ని కట్టిపెట్టి, శ్రీవారి భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిపి లక్ష్యంగా విస్తృత ప్రచారం





కేసముద్రం, ఫిబ్రవరి 07 పల్లె వెలుగు

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ సునీత వీరు నాయక్ గెలుపు లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను అంచనా వేసుకోవాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక అవస్థలను గుర్తించాలని, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి ఓటు ద్వారా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలంటూ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో కేసముద్రం స్టేషన్ ఎంపీటీసీగా పనిచేసిన అనుభవంతో తనను గెలిపిస్తే 15వ వార్డ్ అభివృద్ధిని చేసి చూపెడతానని హామీ ఇస్తూ అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటును అభ్యర్థిస్తున్నారు.

# నగర అభివృద్ధికి రూ. 29.81 కోట్లు- కమిషనర్ పి.విశ్వనాథ్







-నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడొద్దు: అధికారులకు ఆదేశం

-19వ వార్డులో సిసి రహదారి పనుల పరిశీలన

-అన్న క్యాంటీన్లపై నోడల్ అధికారుల నిరంతర పర్యవేక్షణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, సుమారు రూ. 29.81 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన 19వ వార్డు పరిధిలోని హోసన్నా మందిర్ రోడ్డులో రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాణ్యతే పరమావధి నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణ: సిమెంట్, ఇసుక, గ్రావెల్ మిశ్రమాలు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఉండాలని, అమినిటీస్ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సాంకేతిక జాగ్రత్తలు: రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా సరైన 'స్లోప్' ఏర్పాటు చేయాలని, కాంక్రీట్ వేసిన తర్వాత రెండు వారాల పాటు తప్పనిసరిగా 'క్యూరింగ్' చేయాలని స్పష్టం చేశారు. నిధుల వివరాలు నగరంలో జరుగుతున్న పనుల నిధుల వివరాలను కమిషనర్ వెల్లడించారు: సాధారణ నిధులు: రూ. 25.25 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు: రూ. 4.16 కోట్లు. ఇతర పనులు: రూ. 40 లక్షలు. అన్న క్యాంటీన్ల తనిఖీ..అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. పేదలకు అందించే భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండాలని ఆదేశించారు. నోడల్ అధికారులు ప్రతిరోజూ క్యాంటీన్లను సందర్శించి భోజన తయారీ, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను పర్యవేక్షించాలని, ఎక్కడా లోపాలు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి శ్వేత రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి( సీఐటీయూ)

గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 7

లేబర్ కోడ్ ల రద్దుకై12న జరిగే కార్మిక కర్షక దేశవ్యాప్త సమ్మె పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగిరావాలని సిఐటియు జిల్లా నాయకులు దివాకర్ అన్నారు గూడూరులో సిఐటియు మండల కమిటీ సమావేశం మండల నాయకులు గుంటప్ప అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు దివాకర్, డివిజన్ కార్యదర్శి జే,మోహన్ లు మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన దేశంలోని కార్మికులు ప్రజలు రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వి, బి జి రాంజీ పేరును వెంటనే రద్దు పరచాలని కార్మికులకు వెసులుబాటు కలిగించే 29 చట్టాలను, గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కోల్పోయి వలసలు నివారించడంలో భాగంగా 2005లో తీసుకువచ్చిన గాంధీ ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వలన లేబర్ కోర్టు లు తనిఖీ చేసే వ్యవస్థను నాశనం చేసిందని, కార్మికులు ప్రాణాలు త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్నా నలభై నాలుగు రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తెచ్చి కార్మికులకు సమ్మె చేసే హక్కు వేతనాలు రద్దుచేసి పని విధానం 8:00 నుండి 12 గంటలకు పెంచిందని, కార్మికులకు శిక్ష యజమానులకు రక్ష గా ఈ లేబర్ కోడ్లు ఉన్నాయని,





బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు అమ్ముడుపోయిందని మన రాష్ట్రంలో బిజెపి, టిడిపి, జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో లేబర్ కోడ్లకు అనుకూలంగా ఆమోదించాయని, ఇప్పుడు లేబర్ కోట్లు అమలు చేయడానికి కూడా సిగ్గు లేకుండా వెనకాడడం లేదని అందుచేత అందుచేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈనెల12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు రైతాంగం నిరుద్యోగులు సంఘటిత,ఆసంఘటిత కార్మికులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు,12 తారీఖున గూడూరు లోని సిఐటియు కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీలో కార్మికులు కర్షకులు సంఘటిత సంగటి తరంగా కార్మికులందరూ పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు,అదేవిధంగా ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె లో గూడూరు మున్సిపల్ కార్మికులు, వెలుగు యానిమేటర్స్ వివో ఏ లు కూడా తమ సమస్యల పరిష్కారం కొరకు 12 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలోకి వెళుతున్నట్లు సమ్మె నోటీసులను మున్సిపల్ మేనేజర్ వెలుగు కార్యాలయం ఏపిఎం మనేమ్మ గార్లకు మున్సిపల్ కార్మికులు, వెలుగు యానిమేటర్స్ కార్మికులు సమ్మె నోటీసులను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుజాత, సునంద, నాగేంద్రమ్మ, విజయ్ కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు శేషమ్మ, ఆదిలక్ష్మి, గిరిజ, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శాంతన్న, ఆటో యూనియన్ నాయకులు భాషా, వీఆర్ఏ సంఘం నాయకులు సిద్ధప్ప, ఆర్.పి సంఘం నాయకురాలు అనసూయ, వివో ఏ సంఘం నాయకురాలు మనోహరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

-విస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు.

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కు ప్రత్యేక నిధులు మంజూరు చెయ్యాలని విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి వినతి పత్రాన్ని అందచేసిన ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు ఈ రోజు విజయవాడ మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షణ ఇచ్చేందుకు నారా లోకేష్ బాబు శిక్షణ ఇవ్వడం కోస మెరుపు. నారా లోకేష్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రం లో అన్ని వ్యవస్త ల గాడిలో పడుతున్నాయని గతం లో వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ను పీకల్లోతు అప్పుల ఊబి లో ఉంచి రాష్ట్రాన్ని దివాళా తీశారని. విద్య నుండి వైద్యం వరకు అవుట్సోర్సింగ్ నుండి ప్రభుత్వ శాఖ ల వరకు ప్రతిదీ అస్తవ్యస్తం చేశారని రాష్ట్రాన్ని రావణకాస్టం చేసి అనేక కంపెనీలను మూత పడేలా చేశారని అనేక కంపెనీలు పక్కా రాష్ట్రాలకు వెళ్లిపోయేలా దౌర్జన్యం చేసి జే ట్యాక్స్ లు వసూలు చేస్తూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని తెలిపారు. నేటి ప్రజా ప్రభుత్వం లో అనేక సంస్కరణలు అమలు చేస్తూ ప్రతి ఒక్క వ్యవస్థను గాడిలో పెడుతున్నామని అందుకు ఉదాహరణ మెగా డి ఎస్సీ ద్వారా 16వేల ప్రభుత్వ ఉద్యోగాలు మరియు అనేక వ్యవస్థల్లో 9 లక్షల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అనేక విదేశీ పర్యటనలు చేసి లక్షల కోట్ల పెట్టుబడులు కు ఏం ఓ యూ చేశామని తద్వారా 20లక్షల ఉద్యోగాల స్థాపనకు కృషి చేశామని రాష్ట్రం లో ఉద్యోగ విప్లవం మొదలైందని తెలిపారు. రాష్ట్రం లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగిస్తోందని తెలిపారు అందుకే ప్రతిపక్షం లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పై విషం చిమ్ముతున్నారని టీటీడీ లడ్డు విషయం లో జగన్ & కో జోక్యం చేసుకుని పాపం మూటగట్టుకుని 60లక్షల లీటర్లు నెయ్యి ను కల్తీ చేస్తూ 20కోట్ల లడ్డూలను కల్తీ చేశారని సిట్ తెలపగా ఆ పాపాన్ని కడుక్కొని రాజకీయ సన్యాసం తీసుకోవాలని హితవు



పలికారు లేనిచో ఇప్పటికీ వచ్చిన 11 సీట్లు కూడా రావని అదా పాతాళానికి పోతారని తెలిపారు. టీటీడీ లడ్డు విషయాన్ని డైవర్ట్ చెయ్యడానికి అంబటి రాంబాబు ద్వారా రాష్ట్రం లో శాంతి భద్రతలను క్షీణించే కార్యాచరణ తీసుకున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని ఎప్పటికీ అప్పుడు ప్రతిపక్షం చేస్తున్న ప్రయత్నాలు తిప్పి కొట్టాలని కోరారు. అనంతరం నారా లోకేష్ బాబు కి ఆదోని నియోజకవర్గ కుల మతాలకు అతీతంగా ఉన్నటువంటి ఓ జ్ఞాపికను అందచేసి ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కు కావాల్సిన నిధులు మంజూరు చెయ్యాలని కోరడమైనది అందుకు నారా లోకేష్ స్పందిస్తూ అతి త్వరలో నియోజకవర్గానికి పర్యటన చేస్తానని ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కి తాము ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు.

# వాయిస్ క్లోనింగ్ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



వాయిస్ క్లోనింగ్ ద్వారా బంధువుల గొంతుతో ఫోన్ చేసి డబ్బులు అడిగే మోసాలు పెరుగుతున్నాయని ఇటువంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు. వాయిస్ క్లోనింగ్ కు సంబంధించిన కొత్త స్కామ్‌లు జరుగుతున్నాయన్నారు. స్కామర్లు ఇప్పుడు గొంతులను క్లోన్ చేయడానికిని ఉపయోగిస్తున్నారన్నారు. తెలిసిన బంధువులు /స్నేహితుల గొంతులాగా మాట్లాడుతూ అత్యవసర సహాయం చేయడానికి పెద్ద మొత్తంలో డబ్బును త్వరగా బదిలీ చేయమని కోరతారన్నారు. డబ్బు బదిలీ పూర్తయిన తర్వాత, బాధితులు తమ కుటుంబ సభ్యుడిని లేదా స్నేహితుడిని స్వయంగా వచ్చి కలిసినప్పుడు లేదా సంప్రదించినప్పుడు తాము మోసపోయామని గ్రహిస్తారన్నారు. ముఖ్యంగా వారు అత్యవసర ఆర్థిక సహాయం కోరితే, ఏదైనా చర్య తీసుకునే ముందు వారి గుర్తింపును నిర్ధారించడానికి తెలిసిన, ధృవీకరించబడిన నంబర్ ద్వారా స్నేహితుడు/బంధువును సంప్రదించాలన్నారు. కర్నూలు ఎస్పీ ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా , వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోకూడదు. అనధికారిక వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారా కొనుగోళ్లు చేయవద్దు. అధికారిక షాపింగ్ యాప్‌లు/వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించండి. సోషల్ మీడియాలో కనిపించే అతిగా తక్కువ ధరల ఆఫర్లను నమ్మవద్దు. ఏదైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలి లేదా ఞఞఞ.ఛఎఎవతీఛతీఱఎవ.ర్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు తెలియజేశారు.

# విద్యార్థుల వికాసానికి "విద్యాంజలి"

-మండల విద్యాధికారి గోవిందు.

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 7



విద్యార్థుల వికాసానికి "విద్యాంజలి " కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్ లు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నందవరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల నందు మండల విద్యాధికారి 2 రఘునాథ్ అధ్యక్షతన మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "విద్యాంజలి" కార్యక్రమము అనేది కమ్యూనిటీ కి చెందిన వాలంటీర్లను చేర్చుకోవడం ద్వారా విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నకు సంబంధించి మండల రిసోర్స్ పర్సన్ దేవపాల్ మాట్లాడుతూ ఈ విద్యాంజలి కార్యక్రమం నేర్చుకునే వాతావరణాన్ని మెరుగుపరచడానికి మరియు పాఠశాలలకు అదనపు సహాయాన్ని అందించడానికి వ్యక్తుల నైపుణ్యం మరియు ఉత్సాహాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తమ జ్ఞానాన్ని నైపుణ్యాలను పంచుకోవచ్చు లేదా ఆస్తులు సామాగ్రి రూపంలో సహకారం అందించవచ్చునన్నారు. వాలంటీర్ సహాయం చేయడానికి ముందుకు వచ్చినప్పుడు పాఠశాల అధికారులు ఆ సహాయం తమ అవసరాలకు సరిపోతుందో లేదో అంచనా వేసి ఆమోదిస్తారన్నారు. అంతేకాకుండా విద్యార్థుల కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాలను, లక్ష్యాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుసరించాల్సిన విధివిధానాలను ప్రధానోపాధ్యాయులకు చక్కగా వివరించారు. శిక్షణ అనంతరం ప్రధానోపాధ్యాయులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్, రిసోర్స్ పర్సన్ దేవపాల్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు, సంజీవరాజు, జాన్సన్, బందే నవాజ్, శ్రీనివాసులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ ఎం టి లు ఉరుకుందు, అనిల్ కుమార్, మహేశ్వరి, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు గుర్తుంచుకో కారు గుర్తుంచుకో అంటూ బిఆర్ఎస్ ప్రచారం

కేసముద్రం, ఫిబ్రవరి 07



కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో గుర్తు గుర్తుంచుకో కారు గుర్తుంచుకో అంటూ బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నో హామీలతో ప్రజలకు ఆశ చూపి మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటు ద్వారా బుద్ధి చెప్పి బిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గులాబి శ్రేణులు కోరుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తామని హామీనిస్తూ ప్రజల్లో భరోసా నింపుతున్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు.**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 7**



కార్మికుల హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 12న భారతదేశ వ్యాప్తంగా జరుగు సమ్మెకు అన్ని రకాల కార్మికులు సిద్ధం కావాలని , ఈ కార్యక్రమం విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన నందవరం నందు కార్యవర్గ సమావేశం బి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు, నందవరం మండలం సిఐటియు కన్వీనర్ ఉరుకుంది లు మాట్లాడుతూ కార్మికులు, శ్రామిక మహిళలు విరోచితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యమని, కార్మిక వ్యతిరేకమని విమర్శించారు. ప్రస్తుతము కోట్లాదిమంది కార్మికులు, శ్రామిక మహిళలు కనీస వేతనం లేక గ్రాట్యుటీ పెన్షన్ సౌకర్యం లేక ఏళ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న కార్మికుల చేత వెట్టి చాకిరి చేస్తున్నారని సిఐటియు నాయకులు తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను ఉన్న చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21 నుండి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని, రాష్ట్రాలపై ఒత్తిడి తేవడం దీనివల్ల కోట్లాదిమంది కార్మిక హక్కులు కోల్పోయే అవకాశం ఉన్నదని తెలిపారు. కాబట్టి దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీ కార్మికుల హక్కుల రక్షణకై సమ్మెకు సిద్ధం కావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు బి పద్మ, వసంత ఆనందు, భాగ్యమ్మ, వెంకటేశ్వరమ్మ ,మహాలక్ష్మి ,సిఐటియు నాయకులు బి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనకై పార్టీలకు అతీతంగా పోరాడుదాం




**ఆదోని (పల్లె వెలుగు):**



పశ్చిమ ప్రాంత ప్రజలారా సాక్షాత్తు మన రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడిన విధానం తెలుసుకుందాం. “జనం అడిగితే జిల్లా లేదంటారా దివ్యాంగుడిని అవమానించిన అధికారం, ప్రశ్నిస్తున్న ఆదోని ప్రజలు”వాట్సాప్ షార్ట్ ప్రెస్ నోట్. పశ్చిమ ప్రాంతమైన ఐదు నియోజకవర్గాల ప్రజలు పరిపాలన కోసం 150 కిలోమీటర్ల దూరంలోని కర్నూలుకు తిరగాల్సిన దుస్థితిలో ఉన్నారు.వర్షాలు లేక పంటలు లేక ప్రతి సంవత్సరం వందల కుటుంబాలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి తెలియదా ఈ ప్రాంత దుస్థితిని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలోనే ప్రస్తావించారు.అయినా ఆదోని జిల్లా అవసరం లేదనడం ఏ న్యాయం ఆదోని జిల్లా సాధనకై పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ఒక్క జెండా, జేఏసీ జెండాతో ప్రజలు ఉద్యమంలో ఉన్నారు.అలాంటి ఉద్యమంలో ఒక దివ్యాంగుడైన నేను కమతం వెంకటేష్,పశ్చిమ ప్రాంతమైన 5 నియోజకవర్గాల లోగో తో కూడుకున్న జిల్లా జెండా ఊపి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నిస్తే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అని కూడా మర్చిపోయి అవమానకరంగా, వ్యంగ్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్యమా? “జనం అడిగితే జిల్లా ఇవ్వండ మా వాళ్లు అడిగితే ఇస్తాం” అనే భావన ప్రజాస్వామ్యానికి చెల్లుతుందా? ఇది నా వ్యక్తిగత అవమానం కాడి ఇది పశ్చిమ ప్రాంత ప్రజల అవమానం.ఇది దివ్యాంగుల గౌరవం పై దాడి.ఆదోని జిల్లా సాధన ఎవరి దయతో కాదు. ప్రజల హక్కుగా సాధించుకునే వరకు జేఏసీ పోరాటం ఆగదు.

## క్రమశిక్షణతో ఉన్నత స్థాయి

**పల్లె వెలుగు**

క్రమశిక్షణ విద్యార్థులను ఉన్న స్థాయికి తీసుకెళ్తుందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పెందుర్తి బాలాజీ ఐ ఫీల్డ్ పాఠశాలలో విద్యార్థులకు ప్రేరణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత స్కిల్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులతో కొంత సమయాన్ని గడపాలన్నారు. సెల్‌ఫోన్ రాకతో కుటుంబ సంబంధాలు కొంతవరకు తగ్గాయని పేర్కొన్నారు.

# నేటి నుండి శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు









**పల్లె వెలుగు శ్రీశైలం**

శ్రీశైల మహా క్షేత్రంలో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 08 నుండి ఫిబ్రవరి 18 వరకు 11 రోజులపాటు నిర్వహింపబడనున్నాయి.ఫిబ్రవరి 08 వ తేదీ ఉదయం 9.00 గంటలకు యాగశాల ప్రవేశముతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.18వ తేదీన రాత్రి జరిపే పుష్పోత్సవ, శయనోత్సవాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ముఖ్య కార్యక్రమాలు ధ్వజారోహణ బృంగివహనసేవ, హంసవహనసేవ,మయూరవాహనసేవ ,రావనవాహనసేవ,పుష్పపల్లకీసేవ,గజ వాహనసేవ,మహాశివరాత్రి ప్రభోత్సవం నందివాహనసేవ, లింగోద్భవకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పాగాలంకరణ స్వామిఅమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం,రథోత్సవం తెప్పోత్సవం యాగ పూర్ణాహుతి, ధ్వజావరోహణ అశ్వవాహనసేవ, పుష్పోత్సవం,శయనోత్సవం చలువ పందిర్లు,. శివదీక్షా శిబిరాలు, టోల్ గేట్ సమీపంలోగల బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్దగల బాలగణేశ వనం, ఆలయదక్షిణభాగంలో గల రుద్రాక్షవనం, శివాజీగోపురం ఎదురుగా గల శివాజీపార్కు, తెలుగు విశ్వవిద్యాలయం సమీపంలో గల రుద్రాపార్కు, మల్లమ్మకన్నీరు మొదలైనచోట్ల చలువ పందిర్లు వేసి భక్తులు సేద తీరేందుకు అవకాశం కల్పించబడుతుంది. సాక్షిగణపతి, పార్కింగ్ ప్రదేశాలు, అన్నదానభవనము, కల్యాణకట్ట, చండీశ్వరసదనం మొదలైన ఆరుబయలు ప్రదేశాలలో కూడా చలువపందిర్లు వేయబడ్డాయి. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణములో ఈ చలువపందిర్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఆర్జితసేవలు మరియు దర్శనములు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో అనగా 08వ తేదీనుండి ఫిబ్రవరి 18 వరకు అన్ని ఆర్జిత సేవలు మరియు పరోక్షసేవలు నిలిపివేయబడ్డాయి.ఈ ఉత్సవ రోజులలో భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అయితే జ్యోతిర్ముడి కలిగియున్న శివదీక్షాభక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదు రోజులపాటు అనగా 08వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించబడింది. విరామదర్శనం ఉత్సవ రోజులలో తేదీ 8వ తేదీ నుండి ఫిబ్రవరి 18 తేదీ వరకు ప్రముఖులకు విరామ దర్శన వేళలో మాత్రమే దర్శనం కల్పించబడుతుంది. సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ విరామ దర్శనం ఏర్పాటు చేయబడింది. మొదటి విడత : ఉదయం గం. 6.30ని.ల నుంచి గం. 7.30ని.ల వరకు రెండవ విడత : ఉదయం గం. 10.30ని.ల నుంచి గం. 11.00ని.ల వరకు మూడవ విడత : మధ్యాహ్నం గం. 2.30 ని.ల నుంచి గం.03.00 ని.ల వరకు. నాలగవ విడత : రాత్రి గం. 07.00 ని. ల నుంచి గం. 7.30ని.ల వరకు. విరామ సమయములోకూడా సర్వదర్శనం క్యూలైన్లు యథావిధిగా కొనసాగుతాయి. క్యూలైన్లు భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేయబడుతాయి. ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది. రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది. ఈ సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకువీలుగా మొత్తం 17 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. శీఘ్రదర్శనం (రుసుము రూ.200/-లు) క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున (క్యాంటిన్ భవనం తొలగించిన చోట) నుంచి ప్రారంభమవుతుంది. ఉచిత బస్సులు.. భక్తుల సౌకర్యార్థం బ్రహ్మోత్సవాలలో ఉచిత బస్సులు ఏర్పాటు చేయబడ్డాయి.మొత్తం 10 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. పాదయాత్ర భక్తులకు మంచినీటి సదుపాయం. వెంకటాపురం, నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను మెట్లమార్గం, కైలాసద్వారం, హాటకేశ్వరం, సాక్షిగణపతి మొదలైనచోట్ల మంచినీటిసదుపాయం కల్పించడం జరిగింది.విద్యుద్దీపాలు పార్కింగ్ ప్రదేశాలు, భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేయబడిన చలువపందిర్లు, ఆలయ మాడవీధులు, ప్రధాన వీధులు మొదలైన చోట్ల లైటింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయి..నాగలూటి మరియు కైలాసద్వారం వద్ద జనరేటర్ ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయబడుతున్నాయి.ఆలయప్రాంగణం, రథవీధి. క్షేత్రపరిధిలో పలుచోట్ల విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేయడం జరిగింది. పుష్పాలంకరణ బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులు కూడా ప్రత్యేకంగా పుష్పాలంకరణకు చర్యలు తీసుకోబడుతున్నాయి. స్వాగత తోరణాలు..ఉత్సవాలలో పండగ వాతావరణం ఉండేందుకు క్షేత్రపరిధిలో పలుచోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటు చేయబడ్డాయి.సాంస్కృతిక కార్యక్రమాలు :ఆలయ పుష్కరిణి వద్ద గల భ్రామరీకళావేదిక, శివదీక్షా శిబిరాల వద్ద గల నటరాజ కళావేదిక మరియు ఆలయ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద మరియు గోసంరక్షణశాల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా ప్రదర్శన (యాంఫీ థియేటర్) వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. (గతంలో మూడు వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడేవి. ఈ సంవత్సరం అదనంగా యాంఫీ థియేటర్ వద్ద కూడా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి)శ్రీ స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళా రూపాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.కమాండ్ కంట్రోల్ రూమ్ అన్నదానభవనసముదాయం వద్ద కమాండ్ కంట్రోల్ రూములో కంట్రోలింగ్ పాయింట్ ఏర్పాటు చేయబడుతుంది. లి కంట్రోల్ రూములో 21 ఎల్.ఈ.డి టీవీలు అందుబాటులో ఉన్నాయి. 20 పి.టి.జెడ్ కెమెరాలు, 2 పీపుల్స్ కౌటింగు కెమెరాలు, 553 స్టాటిక్ సి.సి. కెమెరాలు, 3 వెహికల్ నెంబర్ ప్లేట్ డిటెక్టివ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సమాచార బోర్డులు :ఉత్సవాలలో సుమారు 2000 సూచికబోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది.మార్గ సూచికబోర్డులు, సమాచార బోర్డులు, మొదలైన బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి. పాదయాత్ర భక్తుల సౌకర్యార్థం ఈ సంవత్సరం అటవీమార్గంలో కూడా (100 పైగా ) సూచికబోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం







**-కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# జిల్లా సాధన కమిటీ దీక్షలు తాత్కాలిక విరమణ







**-ఉద్యమకారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరిమింపజేసిన సామాజికవేత్త ఆల్ఫ్రెడ్ రాజు**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 7

ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో దాదాపుగా 35 రోజులు నిరవధిక రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా పూర్తి చేసుకొని ఈరోజు జేఏసీ నిర్ణయం మేరకు దీక్షలకు తాత్కాలిక విరమణ చేయడం జరిగింది. ఈ ఉద్యమము మొదటి నుంచి సంపూర్ణ మద్దతు సహాయ సహకారాలు అందించి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఉద్యమ వందనాలను జేఏసీ నాయకులు తెలియజేశారు. ఈ ఉద్యమం ద్వారా మా జీవితంలో చాలా విషయాలను నేర్చుకున్నామని ఆర్థిక భారం ఎన్నో ఒత్తిడిలు ఉన్న కుటుంబాలకు దూరంగా నిద్ర ఆహారాలు మాని నెల రోజులుగా రోడ్లపై ఉండి ఈ ఉద్యమాన్ని ఒక స్థాయికి తీసుకురావడంలో మా జేఏసి నాయకులు చాలా సమయస్ఫూర్తి గా వ్యవహరించామని తెలిపారు. ఏది ఏమైనా ఎమ్మిగనూరు ప్రజల అభిమానాన్ని ఉద్యమానికి సోషల్ మీడియా ద్వారా అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని మర్చిపోలేం అని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని రాబోయే రోజుల్లో మా కార్యచరణను ప్రకటిస్తామని ఇప్పటివరకు జరిగిన ఉద్యమం ఒక ఎత్తు అయితే ఇక మీద జరగబోయే ఉద్యమం వేరేలా ఉండబోతుందని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరు జిల్లా లక్షల మంది ప్రజల మనోభావాలతో నిర్మితమైందని ఈ ఉద్యమం ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికై జరిగే పోరాటమని ఈ పోరాటంలో ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కొరకు ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతామని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ ఉద్యమం ద్వారా లక్షలాదిమంది ప్రజలలో ఎమ్మిగనూరు జిల్లా పై సంపూర్ణ అవగాహన వచ్చిందని ఇకపై ప్రజలే ఈ ఉద్యమంకి ఊపిరి పోస్తారని జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు కూడా ఎమ్మిగనూరు ప్రజలను కేవలం ఓట్ల మిషన్లుగా కాకుండా అభివృద్ధికి మరియు వారి ఆకాంక్ష మేరకు ఎమ్మిగనూరు జిల్లా విషయంపై వారి పార్టీల అధిష్టానంతో మాట్లాడి ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చి భవిష్యత్ తరాలకు బహుమతిగా ఇవ్వాలని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ ఉద్యమం ఇకపై నేను నా ఎమ్మిగనూరు అనే నినాదంతో మరో మలుపు తీసుకుంటుందని ఎమ్మిగనూరు ప్రజల అభిప్రాయం మేరకు ఉద్యమ తీవ్రత ఉంటుందని జేఏసీ నాయకులు తెలిపారు. 35వ రోజు దీక్షలను నిమ్మరసంతో సామాజికవేత్త ఆల్ఫ్రెడ్ రాజు తాత్కాలిక విరమణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని యువతరం ఒకసారి ఆలోచన చేయాలని ఇది మన భవిష్యత్ తరాలకు అవసరమని ఇకపై ఈ ఉద్యమానికి నా వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని ఆల్ఫ్రెడ్ తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ చిన్ని ప్రసాద్ లక్ష్మన్న రాము రంగయ్య బతుకమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం ప్రశంసనీయం: మామిడి అశోక్



కేసముద్రం, ఫిబ్రవరి 07

కేసముద్రం మండలం లోని కోరుకొండపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ పాస్ట్ జెడ్సీ యర్నం శ్రీరాములు కూతురు సౌజన్య పుట్టినరోజు సందర్భంగా 60 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, వాటర్ బాటిళ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, సమాజహితమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని మామిడి అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్సీ చిర్ర యాకాంతం గౌడ్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, శామకూరి నర్సయ్య, చింత కరుణాకర్ హెడ్మాస్టర్ మాదాసి రాజన్న, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఎస్.రఘు ప్రసాద్, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీరియాడిక్ టేబుల్ రసాయన శాస్త్రానికి పునాది






**-ఎన్ ఐ టి మాజీ ప్రొఫెసర్, శాస్త్రవేత్త డా.రామచంద్రయ్య**

**-జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పీరియాడిక్ టేబుల్ పై అవగాహన**

పల్లె వెలుగు దినపత్రిక.ఫిబ్రవరి 07..

పీరియాడిక్ టేబుల్ రసాయన శాస్త్రాన్ని అర్థం చేసుకునే పునాదిగా నిలుస్తుందని ఎన్ ఐ టి ప్రొఫెసర్, ప్రముఖ శాస్త్రవేత్త డా.రామచంద్రయ్య అన్నారు. డా.దిమిత్రి ఇవానోవిచ్ మెండలీవ్ జయంతి సందర్భంగా శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కీసర మండలం నాగారం ప్రభుత్వ పాఠశాలలో, బండ్లగూడ లోని వి ఎం ఆర్ పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పీరియాడిక్ టేబుల్ అనేది కేవలం మూలకాల జాబితా మాత్రమే కాదని, రసాయన శాస్త్రాన్ని అర్థం చేసుకునే పునాదిగా నిలుస్తుందని తెలిపారు. మూలకాల లక్షణాలు, వాటి పరస్పర సంబంధాలు తెలుసుకోవడంలో పీరియాడిక్ టేబుల్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఫిబ్రవరి నెలను సైన్స్ దినోత్సవాల నెలగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యమని అన్నారు. పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా, ప్రయోగాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా విజ్ఞాన శాస్త్రం విద్యార్థులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు జన విజ్ఞాన వేదిక నిరంతరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నిపుణుల ద్వారా పీరియాడిక్ టేబుల్ వంటి మౌలిక శాస్త్రీయ అంశాలపై జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో నేర్చుకునే ఉత్సాహాన్ని పెంచుతతూ, అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విఎంఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత రెడ్డి, నాగారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, కీసర మండలం జన వేదిక నాయకులు శేషగిరిరావు, శశిధర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మల్కాజిగిరి సీపీ అవినాష్ మహంతి

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అసంతృప్తి వ్యక్తం చేసిన సిపి అవినాష్ మహంతి.**





పల్లె వెలుగు దినపత్రిక.

మేడ్చల్ జిల్లా : ఈ నెల 13 వ తేదీ నుండి 18 వరకు జరిగే కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మహా మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి. అనంతరం ఆలయ అధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను క్యూ లైన్లను సైతం పరిశీలించారు. అసలు కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ఇంకా ఐదు రోజుల సమయం మాత్రమే ఉంది ఇంకా పనులు మాత్రం ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి అని అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ విషయంలో పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలి అని అన్నారు. మళ్ళీ ఒక్కసారి వస్తాను అని అప్పటికి వరకు అన్ని పనులు పూర్తి కావాలి అని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఐదు రోజులు స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు తొందరగా స్వామి దర్శనం అయేవిధంగా చూడాల్సిన చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీధర్ ,ఎసిపి లు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం





**-బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి భాస్కరరావు**

కల్వకుర్తి ఫిబ్రవరి 07 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి జూపల్లి భాస్కరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం ఏడవ వార్డు అభ్యర్థి నేరటి ఇందు మల్లేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం కెసిఆర్ ముఖ్యమంత్రి హయాంలో రైతులు, యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందన్నారు. కల్వకుర్తి అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, గత ప్రభుత్వంలో సబ్బండ వర్గాల ప్రజలు చల్లగా ఉన్నారని, నేడు రైతులు అనేక ఇబ్బందులను ఏరుకుంటున్నారని, కల్వకుర్తి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్పర్సన్ విజితా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కమ్మగోని వెంకటయ్య గౌడ్, యువ నాయకులు పోలే అశోక్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, బీఆర్ఎస్వి యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మూలనపడ్డ నీటి తొట్టీలు-మూగజీవాల దాహార్తి ఎలా

వెల్దండ ఫిబ్రవరి 07 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):



వెల్దండ మండలంలోని చాలా గ్రామాల్లో పశువుల నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయి. పంచాయతీ అధికారుల, ప్రజా ప్రతినిధుల అలసత్వంతో పశువులు, మేకల, గొర్రెల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టెలు మూలనపడ్డాయి. వాటిల్లో నీరు నింపడం లేదు కొన్ని కూలిపోయాయి. ఎండాకాలంలో పశువుల దాహార్తిని తీర్చడం కోసం నీటితోట్లు కట్టారు. రానున్న వేసవి కాలం చెరువుల్లో మీరండి పొట్లలో నీరు లభించక మూగజీవాలు దప్పికతో అల్మటిస్తాయని.. ఇకనైనా నూతన ప్రజా ప్రతినిధులు నీటి తోటలకు మరమ్మతులు చేయించి , ఎండాకాలంలో మూగజీవాలకు నీరు అందించాలని మండలంలోని పాడి రైతులు కోరుతున్నారు.

# గుండాల శివాలయ బ్రహ్మోత్సవాలు

-పరమశివా.. పాహిమాం

వెల్దండ ఫిబ్రవరి 07 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):



దక్షిణ కాశీగా పేరొందిన వెల్దండ మండలం గుండాల లోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 14 నుంచి మార్చి 1వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ చైర్మన్ ఎం. సందీప్ రెడ్డి, సీఈవో కే ప్రసాద్ తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, చలువ పందిళ్ల వివిధ రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా కల్వకుర్తి ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంగా కొలువుదీరిన శివాలయాన్ని దక్షిణ కాశీగా భక్తులు భావిస్తారు. ఏడైనా 14న యాగశాల ప్రవేశం తో ఉత్సవాలు ప్రారంభమై.. 15న మహాశివరాత్రి పురస్కరించుకొని రాత్రి 10 గంటలకు అంబా రామలింగేశ్వర స్వామి కళ్యాణ వైభోగం జరుగుతుందన్నారు. ఈనెల 15న రుద్రహవనం, 18న మహా పూర్ణాహుతి, 19న పుష్ప రథోత్సవం (చిన్నతేరు), 21న పెద్ద రథోత్సవం (పెద్దతేరు) 22న వృషభ వాహన సేవ, 23న హంస వాహనం తెప్పోత్సవం, ఒకటి నుండి 12 వరకు నిత్యసేవ ఉత్సవ పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# హక్కులపై పోరాటం మేము ఎప్పుడూ ముందుంటాం-సి ఐ టి యు-రంగారెడ్డి



రాజేంద్రనగర్ పల్లె వెలుగు ప్రతినిధి:
రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని మాణిక్యమ కాలనీలో బిల్డింగ్ నిర్మాణం పనులు చేస్తున్న కార్మికుల దగ్గరికి వెళ్లి సమ్మె కరపత్రాలను పంచిన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం, పనిగంటలు, ఈఎస్ఐపీఎఫ్, 1996 చట్టం భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చట్టం ఇటువంటి చట్టాలన్నీ ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడులుగా తెచ్చి కార్మికులకు జీవనోపాధి కోల్పోయే విధంగా పని గంటలు పెరిగే విధంగా పని భద్రత లేకుండా మహిళలకు భద్రత లేకుండా పెట్టుబడిదారులకు పనికొచ్చే విధంగా, కార్మికుల నష్టం చేసే విధంగా ఉన్నాయి కాబట్టి ఈనెల 12వ తేదీన అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు అన్ని రంగాల కార్మికుల నాయకులు అందరూ కార్మికులు కలిసి ఫిబ్రవరి 12వ తేదీన ఒక్కరోజు వేతనం పోయినా సరే మన హక్కుల కోసం అందరం మన పని మానుకుని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగన్న వెంకటేష్ మేస్త్రి రాజేష్ అంజన్న సంజమ్మ వెంకటమ్మ సుమిత్ర మొదలవు కార్మికులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ





ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7,పల్లె వెలుగు
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జనరల్ అబ్జర్వర్ ఈ. గంగాధర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, అదనపు కలెక్టర్, జనరల్ అబ్జర్వర్లు దానిని నిశితంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం.మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టిపోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 24 మంది, ఏపీఓలు 24, ఓపీఓలు 72 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తంపారదర్శకంగా, నిష్పక్షపాతంగానిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

-7వ వార్డు అభివృద్ధియే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాం
-ములుగు నియోజకవర్గ అభివృద్ధియే సీతక్క ప్రధాన లక్ష్యం
-అధికార పార్టీకి ఓటు ఓటు వేయండి - అభివృద్ధికి బాటలు వేయండి
-7వ వార్డులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తాం
-వీధులన్నీ సీసీ రోడ్లు చేసి, డ్రైనేజీలని ఏర్పాటు చేస్తాం

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు
శనివారం ములుగు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు అభ్యర్థి వంగ సుమలత - రవి యాదవ్ చేతి గుర్తుకి ఓటు వెయ్యాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించి, తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరుతూ గడప, గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే మంత్రిగా మన ఆడబిడ్డ సీతక్క, ములుగు గ్రామ పంచాయతీని మున్సిపల్ చేసింది అని, గిరిజన విశ్వ విద్యాలయానికి స్థలాన్ని కేటాయించి గిరిజన విద్యాలయ తరగతులు ప్రారంభించారు అని, ములుగు పట్టణంలో అంతర్గత రోడ్లు, పత్తిపల్లి రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డును మంజూరు చేశారని, ములుగు పట్టణ కేంద్రంలో అధునాతన బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నారని, అలాగే నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపడానికి ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కర్మాగారం ఏర్పాటు చేపిస్తున్నారని, టాస్క్ ద్వారా గ్రామంలో పేద విద్యార్థులకు శిక్షణ అందించి, ఐటీ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తున్నారని అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ములుగు పట్టణ కేంద్రంలో రోడ్లు వెడల్పు చేసి, అన్ని వీధుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేసి అధునాతన పట్టణ కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని, మంత్రి సీతక్క దగ్గరి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఏడవ వార్డును అభివృద్ధి చేస్తారని, కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు అభ్యర్థి వంగ సుమలత - రవి యాదవ్ కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, గెలిచిన వెంటనే వర్షం పడగానే మురికి నీరు ఇంట్లోకి రాకుండా డ్రైనేజ్ వ్యవస్థను తీసుకొస్తారని, అలాగే యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తారని, ఉద్యోగ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, వీవర్స్ కాలనీ నందు కళాతోరణం నిర్మిస్తారని, పద్మశాలి కమ్యూనిటీ హాల్ నందు వంట గది కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేస్తారని హామీ ఇస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించగలరని వేడుకుంటూ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# ములుగు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తాం

-ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 పల్లె వెలుగు
ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండాయి ఎగరవేయటం ఖాయమని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు అన్నారు ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఇచ్చిన తర్వాత జిల్లా కలెక్టరేట్ ములుగు పోలీస్ సూపరింటెంట్ కార్యాలయాన్ని ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందని ములుగు అభివృద్ధి చెందడం కోసం గిరిజనుల కోసం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసింది కూడా కేసీఆర్ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు జిల్లా కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ ములుగు జిల్లాకు కేసీఆర్ అందించారు ములుగు





జిల్లాను అభివృద్ధి పథంలో ముందించింది ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని రాబోయే రెండున్నర సంవత్సరంలో మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం ములుగు జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటి ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారని తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వాన ములుగు మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేస్తామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు మేధావులు ఓటర్ మహాశయులు రెండు సంవత్సరాల పరిపాలనలో ఏమి జరిగిందో ఆలోచించండి! ఈ ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాబోయే రెండు నెలలు మరింత అభివృద్ధి చేసుకుందాం అని ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మల్లా రమేష్ తాటి కృష్ణ ములుగు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి టౌన్ అధ్యక్షులు చేన్న విజయ్ కుమార్, కోగిల మహేష్, వేములపల్లి భిక్షపతి కౌన్సిలర్ అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం జాతర అనంతరం చెత్త కుప్పలు

-పారిశుద్ధ్య కార్మికులకు పెను సవాల్

మేడారం, ఫిబ్రవరి 07 పల్లె వెలుగు
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకుని స్వస్థలాలకు చేరుకున్న అనంతరం, మేడారం పరిసర ప్రాంతాలు మాత్రం టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెద్ద సవాల్‌గా మారింది. మేడారం కేంద్రంగా కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు తదితర ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల వరకు చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు వదిలివెళ్లిన ప్లాస్టిక్, గాజు సీసాలు, ఆహార వ్యర్థాలతో పాటు జంతువులు, కోళ్ల అవశేషాలు భారీగా పేరుకుపోయాయి. ముఖ్యంగా ఈ జంతు వ్యర్థాలు కుళ్లిపోవడంతో పరిసర ప్రాంతమంతా తీవ్ర దుర్గంధంతో నిండిపోయింది.ఈ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దింపారు. యుద్ధప్రాతిపదికన చెత్త తొలగింపు, శుభ్రతా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ పనిభారం తీవ్రంగా ఉందని అధికారులు చెబుతున్నారు. అడవులు, కొండ ప్రాంతాలు కావడంతో యంత్రాలు పూర్తిస్థాయిలో ఉపయోగించలేకపోతుండటం సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తోంది. అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న పారిశుద్ధ్య కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ పని అని చెప్పి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు





పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నామని, లేకపోతే తట్టుకోవడం కష్టమని వారు కన్నీటిపర్యంతమయ్యారు.అధికారుల లెక్కల ప్రకారం జాతరలో పోగైన వ్యర్థాల్లో సుమారు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటి పర్యావరణానికి హానికరమైన పదార్థాలే ఉన్నాయి. దాదాపు 100 టన్నుల ఖాళీ బాటిళ్లు ఉండగా, వాటిలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటి భూమిలో కలిసిపోయే వ్యర్థాలుగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం చెత్తను వర్గీకరించి, మేడారం ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# డైట్‌లో రూ.13 కోట్లతో నూతన భవనాలు

పల్లె వెలుగు ఫిబ్రవరి 07
మండలంలోని తుమ్మలపాలెంలో ఉన్న జిల్లా విద్యా నైపుణ్య శిక్షణ కేంద్రం (డైట్)లో నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే బి.రామాంజనేయులుతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ప్రతి రంగంలో నాణ్యమైన వ్యవస్థ అవసరమని, ముఖ్యంగా విద్యా రంగంలో టీచర్లకు ఆధునిక, నిరంతర శిక్షణ కీలకమని చెప్పారు. డైట్ సెంటర్‌ను సుమారు 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 3 4 భవనాలతో రూ.13 కోట్లతో నిర్మించనున్నామని, ప్రధాన శిక్షణ భవనం, హాస్టల్, సిబ్బంది క్వార్టర్స్‌తో పాటు ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్లు, నెక్స్ట్ జనరేషన్ శిక్షణ పరికరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల టీచర్లకు నిరంతరం నిరంతర శిక్షణ అందించే కేంద్రంగా ఇది పనిచేస్తుందన్నారు.



# తూప్రాన్ అభివృద్ధి గుర్తు చేసుకోండి: హరీష్ రావు



**-రోడ్ షోతో హోరెత్తిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం**
**-కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు**
**-బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపు**

ఫిబ్రవరి 07 (పల్లె వెలుగు దినపత్రిక)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో పర్యటించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. శనివారం అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన ఆయన, అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ తూప్రాన్ అభివృద్ధిని గుర్తు చేస్తూ ప్రజలను ఆలోచించాలన్నారు. ఒకప్పుడు తూప్రాన్‌లో మూడు రోజులకోసారి మాత్రమే మంచినీరు వచ్చేదని, అప్పట్లో గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బిందెలతో అడ్డం పడి ప్రజలు నిరసనలు తెలిపిన పరిస్థితులు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నల్లా ఏర్పాటు చేసి ఆడబిడ్డల నీళ్ల కష్టాలు తీర్చారని అన్నారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేయడం, ఆర్డీవో కార్యాలయం తీసుకురావడం, ఫోర్ లైన్ రోడ్లతో పట్టణాన్ని హైవేలా మార్చింది కారు గుర్తే అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనివ్వాలంటే నీళ్లు మోపిస్తారనే భయం ఉండేదని, ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనివ్వాలనుకునే పరిస్థితి వచ్చిందన్నారు. పది లక్షలు లేని భూమిని కోటి రూపాయల విలువకు తీసుకువచ్చింది కేసీఆర్ పాలనేనని చెప్పారు. అయితే రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని విమర్శించారు. తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని, నర్సారెడ్డిమైనంపల్లి మధ్య పోరులో ప్రజలను బలి చేస్తున్నారని ఆరోపించారు. "మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా?" అని ప్రజలను ప్రశ్నించారు. రెండేళ్లుగా తూప్రాన్ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని, రోడ్లపై గుంతలు పడ్డా డాంబర్ వేసే దిక్కు లేదని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో పంట పంటకు రైతుబంధు అందేదని, కరోనా కష్టకాలంలో కూడా ఆపలేదని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు ఎగ్గొట్టారని, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ, చేప పిల్లలు, దళిత బంధు అన్నీ బంద్ పెట్టి ప్రజలను గోస పెడుతున్నారని విమర్శించారు. "సద్ది తిన్న రేవు తలవాలి.. మనకు అన్నం పెట్టిన కేసీఆర్‌ను మర్చిపోవద్దు" అని పిలుపునిచ్చారు. బీజేపీపై కూడా విమర్శలు చేసిన హరీష్ రావు, తూప్రాన్‌కు ఒక్క హాస్పిటల్ అయినా కట్టించారా? కల్యాణ లక్ష్మి ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వలేదని, పువ్వు గుర్తుకు ఓటేసినా, ఓటును మోరీలో వేసినా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు అడిగితే సీఎం మాట్లాడే భాష సరికాదని, ఇలాంటి ముఖ్యమంత్రికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల కోసం కౌన్సిలర్లను గెలిపించాలన్నారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, తూప్రాన్ అభివృద్ధి బాధ్యత తనదేనని, ఏ పని ఉన్నా చేసి పెడతానని హరీష్ రావు ప్రజలకు భరోసా ఇచ్చారు.

# తొర్రూర్‌ను నందనవనంగా తీర్చిదిద్దుతా -మంత్రి పొంగులేటి

**-వర్ధన్నపేటకు అదనంగా పది కోట్లు**
**-రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లతో జోరుగా ప్రచారం**
**-హస్తం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు**
**-అభివృద్ధి, సంక్షేమ హామీలపై స్పష్టత**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తొర్రూర్ / వర్ధన్నపేట, ఫిబ్రవరి 07

తాను దత్తత తీసుకున్న తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని, వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం అదనంగా పది కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తానని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఉదయం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, నాగరాజు, పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి



పోటీ చేస్తున్న వార్డు అభ్యర్థులు, మిత్రపక్ష సీపీఐ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ల ద్వారా ప్రజలను కలుసుకుని ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తొర్రూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న బినామీ కాంట్రాక్టర్ నిర్వాకం వల్ల అనేక అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా మిగిలిపోయాయని మంత్రి విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆ కాంట్రాక్టును రద్దు చేయడమా, లేక పనులు పూర్తిచేయించడమా అన్న పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే వర్ధన్నపేట పట్టణ అభివృద్ధికి అదనంగా పది కోట్ల రూపాయలు మంజూరు చేయించే బాధ్యతను కూడా తానే భరిస్తానని తెలిపారు. మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయిస్తానని, తన సొంత నిధులతో ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని గుర్తు చేశారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. అరుదైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రెండో విడత ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఇంకా మూడు విడతల్లో అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ, తొర్రూర్, వర్ధన్నపేట పట్టణాల అభివృద్ధి బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు.

# ఎస్సి, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు తక్షణమే బకాయిలు విడుదల చేయండి

ఫిబ్రవరి 07 (పల్లె వెలుగు దినపత్రిక)

రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్. ఎస్సి, ఎస్టి పారిశ్రామిక వేత్తలకు రావాల్సిన రూ.700కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎస్సి,ఎస్టి పారిశ్రామికవేత్తల ఇన్సెంటివ్స్ జెఎసి ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవభవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం శనివారం జరిగింది. జెఎసి అధ్యక్షులు ఈద్పుగంటి అనార్ బాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్ మాట్లాడుతూ అనేక వృధా ఖర్చులు చేస్తున్న రాష్ట్రప్రభుత్వం ఎస్సి,ఎస్టిల రాయితీలు ఇవ్వకపోవడం సహించకూడదని చెప్పారు. సమ్మిట్లు, దావోస్ పర్యటనల పేరుతో కోట్లాది రూపాయలు తగల పెడుతున్నారని విమర్శించారు. స్థానిక పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇవ్వకుండా పరిశ్రమలను ఎలా స్థాపిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని చిన్న,మధ్య తరహా పరిశ్రమల రంగాన్ని కాపాడాలని కోరారు. సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి శంకర్ మాట్లాడుతూ బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కుట్రపూరితంగానే నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. దళితులు అభివృద్ధి చెందకూడదనే కుట్ర ప్రభుత్వం నిర్ణయంలో దాని ఉందని, దీనిని బద్దలు చేయాలని కోరారు. వైసిపి నాయకులు కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ భవిష్యత్‌లో చేయబోయే ఉద్యమాలకు తమవంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఆర్‌పిఐ రాష్ట్రఅధ్యక్షులు దేవిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని, ఉద్యమాల ద్వారా వాటిని తిప్పికొట్టాలని కోరారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు ప్రయత్నాన్ని చేస్తామని చెప్పారు. జెఎసి అధ్యక్షులు అనార్ బాబు, రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి తాము అదనపు సహాయాన్ని కోరడం లేదని, తమకు రావాల్సిలన రాయితీలను మాత్రమే అడుగుతున్నామని చెప్పారు. ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, 36 మంది ఎస్సి,ఎస్టి ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలు అందించాలని సమావేశం నిర్ణయించింది. ఇవ్వకుండా పరిశ్రమలను ఎలా స్థాపిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని చిన్న,మధ్య తరహా పరిశ్రమల రంగాన్ని కాపాడాలని కోరారు. సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి శంకర్ మాట్లాడుతూ బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కుట్రపూరితంగానే నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో నిరసన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తీర్మానించింది. జెఎసి అధ్యక్షులు



ఈద్పుగంటి అనార్ బాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్ మాట్లాడుతూ అనేక వృధా ఖర్చులు చేస్తున్న రాష్ట్రప్రభుత్వం ఎస్సి,ఎస్టిల రాయితీలు ఇవ్వకపోవడం సహించకూడదని చెప్పారు. సమ్మిట్లు, దావోస్ పర్యటనల పేరుతో కోట్లాది రూపాయలు తగల పెడుతున్నారని విమర్శించారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు ప్రయత్నాన్ని చేస్తామని చెప్పారు.స్థానిక పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇవ్వకుండా పరిశ్రమలను ఎలా స్థాపిస్తారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎపి చాంబర్ నాయకులు దామోదరరావు, ఎస్టి కమిషన్ మాజీ సభ్యులు శంకర్ నాయక్, డిపిఎఫ్ జాతీయ అధ్యక్షులు కె వినరుకుమార్, కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, డిహెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె రామ్మోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో,(పల్లె వెలుగు దినపత్రిక)

2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికల లో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నేపథ్యం లో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపుతాం: బిజెపి ఎన్నికల ఇంచార్జి కుసుమ సతీష్





కేసముద్రం, ఫిబ్రవరి 07 (పల్లె వెలుగు దినపత్రిక)

కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్క అవకాశం బిజెపికి ఇవ్వండి అభివృద్ధి చేసి చూపుతామని బిజెపి కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ కుసుమ సతీష్ అన్నారు. శనివారం బిజెపి మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో బిజెపి మండలాధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ముస్లీం మైనార్టీలకు ఇవ్వకుండా సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ లు విస్మరించాయని, కానీ జనరల్ స్థానంలో ముస్లీం మైనార్టీకి చెందిన మహమ్మద్ ఖాషీంకు బిజెపి అవకాశం ఇచ్చిందని, బిజెపి ముస్లిం వ్యతిరేకి అనే తప్పుడు భావాన్ని సమాజం తిరస్కరించిందన్నారు. అంతేకాకుండా మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా బిఆర్ఎస్ మార్చిందని, వారిని బూచీగా చూపి అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు హామీలను అమలు చేయకపోగా, వారి సమస్యలను గాలికొదిలి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. కేసముద్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ లకు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే వారు ఎన్నికల్లో మాత్రం ముస్లిం వర్గాలకు అవకాశమివ్వకుండా వారిని ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని, కానీ బిజెపి ఎప్పుడూ సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదాన్ని నిజం చేసిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందని ద్రాక్షలానే మిగిలాయని, ప్రజా అభివృద్ధి, సంక్షేమానికి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల కమలం గుర్తుకు ఓటు వేసి అధిక మేజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జాతీయ ఎస్ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ బిజెపి అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నర్సింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ లాల్, లీగల్ సెల్ అధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్, మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరా చారి, సీనియర్ నాయకులు ఓలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

ఆదివారం 08-02-2026

## అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ



ఫిబ్రవరి 07 పల్లె వెలుగు

1980 నాటి ఓటర్ల జాబితాలో నా పేరు చేర్చలేదు. ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీ వాదనలు.న్యూఢిల్లీ :భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్లు ముందుగానే 1980 నాటి ఓటర్ల జాబితాలో తన పేరు చేర్పించినట్లు వచ్చిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినది అని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 1980లోనే ఓటరు జాబితాలోకి తన పేరు చేరలేదని ఆమె స్పష్టం చేశారు. సోనియా గాంధీపై ఈ ఆరోపణలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయవాది, సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వికాస్ త్రిపాఠి చేశారు. 2025 సెప్టెంబరు 11న ఇవే ఆరోపణలతో ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషను దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగే విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ న్యాయవాదులు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్ ఆమె తరపున వాదనలు వినిపించారు. సోనియా గాంధీపై వికాస్ త్రిపాఠి చేసిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని కోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్‌ను సమర్పించారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి వివాహమైంది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

## ఇ-బస్ డిపోల పనులు వేగవంతం




ఫిబ్రవరి 07 పల్లె వెలుగు

త్వరలో ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రానిక్ బస్ డిపోల ఏర్పాటు కోసం ఇప్పటికే గుర్తించిన స్థలాలను తక్షణం స్వాధీనం చేసుకొని నిర్మాణ పనులు ప్రారంభించాలని కార్పొరేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 4వ తేదీతో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. 'పిఎం ఇ-బస్ సేవ' పథకం కింద కేంద్రం మన రాష్ట్రానికి తొలి విడతలో 750 ఇ-బస్‌లు మంజూరు చేసింది. వాటి నిర్వహణ కోసం ఆర్టీసి యాజమాన్యం 11 నగరాలలోని 12 ప్రదేశాలలో డిపోలు ఏర్పాటు చేయాలని గతంలో జరిగిన సమావేశాల్లో నిర్ణయించింది. అందులో భాగంగా విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు-2 డిపోలను కూల్చేసి ఇ-బస్ డిపోల ఏర్పాటుకు సిద్ధం చేశారు. ఇదే విధంగా నెల్లూరు-2 డిపో, తిరుపతిలోని మంగళం, గాజువాక, కాకినాడ, అనంతపురం, సింహపురి, మంగళగిరి, కడప, కర్నూలు, రాజమహేంద్రవరంలో ఇ-బస్ డిపోలను ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఇప్పటికే ఉన్న బస్ డిపోల స్థానంలో ఇ-బస్ డిపోలను నెలకొల్పుతున్నారు. మరి కొన్ని చోట్ల కొత్తగా స్థలాలను ఎంపిక చేశారు. ఆయా డిపోలకు ఇ-బస్‌లను ఇప్పటికే కేటాయించారు. ఎంపిక చేసిన అన్ని ఇ-బస్ డిపోల ఏర్పాటుకు నెలన్నరలోపు పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

## దేవరపల్లి హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

పోలవరం జిల్లా పల్లె వెలుగు



మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 18 మంది, రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో 62 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. విద్యార్థుల కథనం మేరకు.. శనివారం ఉదయం పెట్టిన అల్పాహారం, మధ్యాహ్న భోజనం తినడంతో వాంతులు, కడుపునొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపించాయి. ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవి బాధిత విద్యార్థులను పరామర్శించారు.

# సిజెఐ గారూ కార్మికులు పురుగుల్లా చావాలా?

ఫిబ్రవరి 07 పల్లె వెలుగు



రిపబ్లిక్ దినోత్సవం నడిజామువేళ దక్షిణ కోల్‌కతా సరిహద్దులోని నజీరాబాద్ ఆనందపూర్ గోదాముల సముదాయంలో కార్మికులు సజీవ దహనమైపోతున్న విషాదకాండ దేశాన్ని కలచివేసింది. మృత దేహాలను వెలికితీసే పని పూర్తి కావడంతో జనవరి 29 నాటికి ఈ మృతుల సంఖ్య 21కి చేరింది. మీడియాలో వచ్చే తాజా సమాచారాల ప్రకారమైతే మృతుల సంఖ్య కనీసం 31కి పెరిగింది. నిజానికి మొదట చెప్పింది కావాలని తగ్గించిన సంఖ్య. ఎందుకంటే జనవరి 29కే ఇంకా 28 మంది ఆచూకీ తెలియవలసి వుండింది. ఏదో తాత్కాలిక గుడారంలా ఉపయోగిస్తున్న ఆ గోదామును చుట్టుముట్టిన మంటలు చాలా భయానకమైనవి. బెంగాల్ రాష్ట్రం ఇరుగు పొరుగు జిల్లాల నుంచి తీసుకువచ్చిన వలస కార్మికులను ఆ గోదాములో బయటి నుంచి తాళాలు వేసి వుంచారన్న వార్త ఈ ఘటనలోని నేరస్త కోణాన్ని బయటికి తెచ్చింది. ఆ రాత్రి వారు గాఢ నిద్రలో వుండటంతో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై మరణించారు. ఏ విధంగానూ బయటికి వచ్చే మార్గం లేకపోయింది. వారు దేశంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన 'వావ్ మోమో' స్నాక్స్‌ను తయారు చేసే కార్మికులు. ఆధునిక కాలంలో కొనసాగుతున్న భయానక బానిసత్వం ఏమిటో ఈ ఘటన కళ్లకు కట్టింది. అలాంటి బ్రాండ్ల వెనక ఎంత ఘోరమైన దోపిడీ దాగివుందీ తెలుస్తుంది. ఇవి కేవలం ప్రమాదవశాన సంభవించిన మరణాలు కావని గ్రహించడం అవసరం. అంతు లేని లాభాల కోసం పాకులాడే అమానవీయ పద్ధతుల కారణంగా పాతుకు పోయిన ఒక హంతక వ్యవస్థకు ఈ ప్రాణాలు బలైనాయి. ఎన్ని గంటలు పని చేయించాలి? అదనపు గంటలకు ఓవర్‌టైమ్ ఎంత చెల్లించాలి? కార్మికులు సంఘంగా ఏర్పడే హక్కులు ఇలాంటివేమీ అనుమతించకుండా కార్మికులకు సామాజిక భద్రతను నిరాకరించే వ్యవస్థ అది. ఇఎస్‌ఐ, ప్రావిడెంట్ ఫండ్ వంటి ప్రాథమిక కార్మిక హక్కులను కూడా వారికి లేకుండా చేస్తున్నారు. వారి కుటుంబాలకు చెప్పుకోదగిన ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేవు. మిఠాయి దుకాణాల వంటి చోట్ల బతికే అసంఘటిత కార్మికుల విషయంలోనూ ఇదే నిజం వర్తిస్తుంది. అగ్నిమాపక యంత్రాలు గానీ, అత్యవసర ద్వారాలు గానీ లేకుండా కనీసమైన గాలి, వెలుతురు సోకకుండా వారు పనిలో మగ్గిపోతుండాలి. ఆద్యంతం నిర్లక్ష్యమే ఈ విషాదం తీవ్రత ఇంతటితోనే ముగిసిపోలేదు. ఘోరానికి కారకులైన నేరస్తులను బోనెక్కించేందుకు అధికారులు చిటికెన వేలు కూడా కదల్చలేదు. చెప్పుకోదగినన్ని రోజులు గడిచినా సరే యజమానులను అరెస్టు చేయలేదు. ప్రమాద స్థలాన్ని సందర్శించే అవకాశం లేకుండా మూసివేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కూడా విషాదం వాస్తవాలు బయటికి రాకుండా తొక్కిపట్టేందుకు తన వంతు దోహదం చేసింది. కార్పొరేట్లు పర్యావరణ నిబంధనలను ఇష్టారీతిన ఉల్లంఘించడంలోఉటిఎంసి రాష్ట్ర ప్రభుత్వందవారితో కుమ్మక్కు అవుతుందనేది నిస్సందేహం. భూగర్భంలో చెత్త నిల్వ స్థలాలు, అంతర్జాతీయ ప్రాధాన్యత గల మాగాణి భూముల ఆక్రమణలు కూడా ఈ విషాదానికి ఎంతగానో కారణమైనాయి. మరోవైపున రాష్ట్ర కార్మికశాఖ కూడా తప్పనిసరిగా జరపాల్సిన తనిఖీలను, అగ్నిమాపక ఏర్పాట్లనూ పర్యవేక్షించకుండా నేరపూరిత నిర్లక్ష్యం వహించింది. ఈ వ్యవస్థాగత హత్యలకు రాష్ట్ర కార్మికశాఖ కూడా బాధ్యత వహించాల్సి వుంటుంది. సిజెఐ వ్యాఖ్యల్లో వాస్తవమెంత? ఏమైనా అలాంటి దారుణమైన పని పరిస్థితులు పశ్చిమ బెంగాల్‌కే పరిమితమని అనుకోవడం పూర్తిగా తప్పే. అలాంటి పని పరిస్థితులు, వృత్తిపరమైన ఆరోగ్యం ఘోరంగా వుండటం దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఒకేలా వుంటుంది. ఏదైనా చెల్లిపోతుందనే వాతావరణంతో పాటు కార్మికుల భద్రత పట్ల ప్రతికూల భావన కూడా అల్లుకుపోయింది. ఇది అతి పెద్ద వర్గ సమస్య. కార్మికుల పట్ల ఈ ప్రతికూల భావన మరింత పెంచడం కోసం అన్నట్టు మాట్లాడారు భారత ప్రధాన న్యాయమూర్తి. అది కూడా సుప్రీం కోర్టులోనే. పెన్ తొయిలాలార్ సంఘం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంలో ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. "నిజంగా దేశంలో ట్రేడ్ యూనియన్ల కారణంగా ఎన్ని పారిశ్రామిక సంస్థలు మూతపడ్డాయి? ఒక్కసారి వాస్తవాలు చూద్దాం. సంప్రదాయికంగా వస్తున్న పరిశ్రమలు ఈ జండా యూనియన్ల కారణంగా దేశవ్యాప్తితంగా ఎన్ని మూతపడ్డాయి? వాళ్లకు పని వుండకూడదు. ఈ ట్రేడ్ యూనియన్ నాయకులువాళ్లే దేశంలో పారిశ్రామికాభివృద్ధి ఆగిపోవడానికి చాలా వరకూ కారణం." చాలా పరుషమైన మాటలు. స్పష్టమైన మాటలు. దేశం మొత్తం మీద నెలకొన్న కార్మిక వ్యతిరేక వాతావరణాన్ని కళ్లకు కట్టే మాటలు. ఆ పేద వలస కార్మికులు 'వావ్ మోమో' వంటి కార్ఖానాల్లో బిచ్చాన్ని తలపించే వేతన కూలితో, మృత్యు సన్నిధిని తలపించే పని పరిస్థితులలో గొడ్డుచాకిరిలో మగ్గిపోతున్నారంటే "పని చేయవద్దనుకోవడం" వల్లనేనా? జస్టిస్ సూర్యకాంత్ తన వర్గపరమైన వ్యతిరేకతతో మాట్లాడారని చెప్పవలసి రావడం విచారకరం. ఆయన మాటల్లో వ్యక్తమైన వ్యతిరేక భావన వాస్తవాలను చూడకుండా కళ్లు కప్పేసింది. "భారత దేశంలో పారిశ్రామిక వివాదాలు, మూసివేతలు, తొలగింపులు, లే ఆఫ్‌లు"పై లేబర్ బ్యూరో నివేదికలు చూస్తే పారిశ్రామిక మాంద్యానికి వాస్తవమైన కారణమేమిటో అత్యంత సమగ్రంగా చెబుతాయి. దేశంలో పారిశ్రామిక వివాదాలు గణనీయంగా తగ్గిపోయాయనీ, 2023లో వరుసగా 17వ ఏడాది తక్కువగా నమోదైనాయని ఆ బ్యూరో నివేదిక చెబుతున్నది. 2023 సెప్టెంబరులో కేవలం ముప్పై వివాదాలు మాత్రమే నివేదించబడ్డాయి. ఇది 2006కు పూర్తి భిన్నమైన పరిస్థితి. అప్పుడు అత్యధికంగా 432 పారిశ్రామిక వివాదాలు నమోదైనాయి. తర్వాత 2008లో 421, 2007లో 389 నమోదైనాయి. మరోవైపున చట్టబద్ధంగానూ విరుద్ధంగానూ సాగుతున్న పరిశ్రమల మూసివేతలు యూనియన్లనేవి చాలా తక్కువగా వున్న, బలహీనంగా కనిపిస్తున్న రాష్ట్రాల్లోనే చాలా ఎక్కువగా వున్నాయని విదితమవుతుంది. విలీనాలు, మార్పిళ్లు, రద్దుల వల్ల గత అయిదేళ్లలో 2,04,268 ప్రైవేటు కంపెనీలు మూతపడినట్టు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేయడం ఆసక్తికరం. లేదంటే 2013 కంపెనీల చట్టం కింద ప్రతిష్టంభనలో చిక్కాయి. అంతేగాక భారతీయ పరిశ్రమల ప్రతిష్టంభన, దివాళా బోర్డు లెక్కలు చూసినా, ప్రభుత్వ రంగ బ్యాంకులు రాబట్టగలిగిన బకాయిల శాతం చూసినా ఈ మూసివేతలకు కారణాలు బాగా తెలుస్తాయి. సంక్షోభం అసలు కారణాలు.అందువల్ల సిజెఐ మాటలు పూర్తిగా పొరబాటు దిశలో వున్నాయి. మూసివేతను రుద్దుతున్నది ట్రేడ్ యూనియన్ల వల్ల ఉత్పన్నమైన పారిశ్రామిక వివాదాలు కాదు. వాస్తవం అందుకు పూర్తి భిన్నం. ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థలో మితిమీరిన కేంద్రీకరణ, ద్రవ్యీకరణ వల్ల ఉత్పన్నమైన అంతర్గత సంక్షోభమే ఇందుకు దారితీస్తున్నది. చిన్న మధ్యతరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఇ) రంగాన్ని, ఉత్పాదక రంగాన్ని అది మరింత దారుణంగా దెబ్బతీస్తున్నది. ఇవన్నీ కలిసే ప్రస్తుత మూసివేతలకు దారితీస్తున్నాయి. పారిశ్రామిక రంగ సంక్షోభానికి కారణా లేమిటో ఇటీవలి ఆర్థిక సర్వే, అలాగే బడ్జెట్ సమీక్ష, మందస్తు అంచనాలు కూడా నొక్కి చెప్పాయి. ఆర్థిక వ్యవస్థలో స్థూల గిరాకీ లేకపోవడమే పరిశ్రమలు నడవలేని పరిస్థితిని సృష్టిస్తున్నది. తీవ్ర అసమానతలు, ఉద్యోగ రహిత అభివృద్ధి నమూనా వల్ల ప్రజలు నిస్సహాపాలు అవుతున్నది. ఈ విషాద పరిస్థితికి ప్రతిబింబమే ఆనందపూర్ ఘోరం. అధికార వర్గం ఈ వాస్తవాన్ని గుర్తించేబదులు సమిష్టి నిరసనలు, బేరసారాలు లేకుండా చేయాలని, సామాజిక భద్రత వల్ల లభించే రక్షణలను తొలగించాలని ప్రయత్నాలు పెంచుతున్నది. వాస్తవానికి దీనికి ప్రతిశక్తిగా న్యాయవ్యవస్థ ముందుకు రావడానికి ఇంతకంటే మంచి సందర్భం వుండదు. రాజ్యాంగం 19(1)(సి) ప్రకారం పౌరులకున్న సభ సంఘ స్వాతంత్ర్య హక్కుల మేరకు కార్మికులు నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాపాడేందుకు న్యాయవ్యవస్థ అధికారికంగా ముందుకు రావలసిన సందర్భం. లేబర్ కోడ్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించబడటంతో తాను కార్మికులకు మరింత వ్యతిరేకంగా మారుతున్నది. కార్పొరేట్లకు సుఖవంతమైన పరిస్థితిని సృష్టించే పోకడ మరింత వేగం పుంజుకుంటున్నది. ఏ విధమైన సమిష్టి నిరసనలు, బేరసారాలకు అవకాశమే లేకుండా పూర్తిగా తొలగిస్తున్నది. కార్మికులకు గౌరవ ప్రదమైన మనుగడ లేకుండా చేసి పురుగుల్లా చావమని తోసేస్తామా అన్నదే ఇక్కడ ప్రశ్న.

# రాష్ట్రంలో దిగజారుతున్న రాజకీయాలు

ఫిబ్రవరి 07 పల్లె వెలుగు

ప్రజలకు మేలు చేయాల్సిన పాలకులు తమ స్వప్రయోజనాలను కాపాడుకునేందుకు రాజకీయాలను దిగజారుస్తున్నారని, కక్షసాధింపు రాజకీయాలకు రాష్ట్రం కేంద్రంగా మారుతోందని 'రాజకీయాలు-చట్టబద్ద పాలన' అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విజయవాడలోని దాసరి భవన్‌లో పౌర సంస్థల ఆధ్వర్యంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్న పరిస్థితులు విచారకరమని అన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి అధికార దాహంతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. 40 సంవత్సరాలు అనుభవం ఉందని చెప్పే చంద్రబాబు ప్రజలను ప్రక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నిస్తామని ప్రగల్బాలు పలికిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేందుకు మతం ముసుగులో బిజెపి కుట్రలు చేస్తోందని, అందుకు బాబు, జగన్, పవన్‌లను మోదీ, అమిత్‌షా ఆడిస్తున్నారని అన్నారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే నేటి ప్రభుత్వం కూడా కొనసాగించడం సహేతుకం కాదన్నారు. ప్రజలెదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు వాటి నుండి తప్పుకునేందుకు వ్యక్తిగత అంశాలను, పనికిరాని అంశాల చుట్టూ తిరుగుతూ ప్రజలకు, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని చెప్పారు.మాజీ ఎంఎల్‌సి కెయస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతిపక్షాల సద్విమర్శలను అధికార పార్టీ స్వీకరించాలని, ఆ కోరారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను అధికార, ప్రతిపక్ష పార్టీలు గౌరవించి, పాటించాలని ప్రజాస్వామ్యం వికసిస్తుందని అన్నారు.ప్రభుత్వ పూర్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పివి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దాదాపు 16 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతి పౌరునిపై మూడు లక్షలకు పైగా రుణభారం ఉందని అన్నారు. అక్షరాస్యతలో 36వ స్థానంలో, తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాలలో అట్టడుగున ఉందని అన్నారు. గత 40 సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో విద్వేష, విధ్వంస రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు విజయ కుమార్ మాట్లాడుతూ



రాష్ట్రంలో రాజకీయ పాలన చేస్తూ, ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి లద్దు రాజకీయాలను పదేపదే తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఏడిఆర్ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ్యులు 2024లో 79 శాతం మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, శాసనసభ్యుల సగటు ఆస్తులు 2024లో రూ.65 కోట్లకు చేరాయని వివరించారు. ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవీప్రసాద్ ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదాలకు నేడు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. చర్చాగోష్టిలో పాల్గొన్న వక్తలందరూ లద్దూ రాజకీయాలను నిరసించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు అడుగులు వేయాలని నినాదాలు చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com